ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పిలెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి
పచిత్ర వారపత్రిక
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం
వారం వారం తప్పక చదవండి.
వెల : 50 పైసలు

122877

సంపుటి 13 : : సంచిక 211 | విజయవాడ, ఫిబ్రవరి 9, 1973 శుక్రవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

కేంద్రంతో చర్చలకు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తిరస్కృతి

తానుగాని, తన ప్రతినిధిగాని ఢిల్లీ వెళ్ళే సమస్యలేదని ఆంధ్ర నాయకుని స్పష్టీకరణ

సంయుక్త కార్యాచరణ సంఘంలోని సహచరులతో సంప్రతించినతర్వాత ప్రకటన

"అయితే కొంతకాలం తరువాత బేషరతుగా ఢిల్లీ వెళ్లి పరిస్థితిని ప్రధానికి వివరిస్తాను"

కాంగ్రెస్‌కు రాజీనామాచేసినా, తిరిగి కాంగ్రెసులో చేరగలము

కర్నూలు, ఫిబ్రవరి 8—

ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులు అరెస్టు అయి వుండగా, సి. ఆర్. పి. సైన్యం రాష్ట్రంలో వుండగా ప్రధాన మంత్రితో ఎట్టి చర్చలు జరపడమైనా అసంభవమని, "ప్రస్తుతానికి" ఆంధ్ర సంక్షోభం గురించి చర్చలకై తాను ఢిల్లీ వెళ్ళబోవడం లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి నేడిక్కడ ప్రకటించాడు.

శ్రీ సుబ్బారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై విషయం చెప్పారు.

అయితే, ఆంధ్రలో పరిస్థితి గురించి ప్రధాన మంత్రికి వివరించడానికి, ప్రత్యేక రాష్ట్రం అవసరం గురించి నత్కబెట్టేందుకు తాను కొంతకాలం తరువాత "బేషరతు"గా ఢిల్లీ వెళ్ళడానికి సిద్ధంగా వున్నానని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఇందుకై నాగాని "మాలో మేము చర్చించుకునేందుకు" రెండురోజుల వ్యవధి అవసరమవుతుందని ఆయన తెలిపారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమ సంయుక్త కార్యాచరణ సంఘంలోని తన సహచరులతో ఇక్కడ సంప్రతింపులు సాగిస్తున్న శ్రీ సుబ్బారెడ్డి, ఢిల్లీనుంచి వచ్చిన ఆహ్వానం విషయం చెబుతూ, "ఎవరో శ్రీ తివారీ అనే ఒక వ్యక్తి" తాను సంధ్యాలలో వున్నప్పుడు తనను టెలిఫోన్‌లో కాంటాక్టు చేశారని, ఢిల్లీలో ప్రధానిని కలుసుకోవలసిందిగా తనను ఆ వ్యక్తి "ఆహ్వానించాడ"ని చెప్పాడు. మిగతా సమాచారాంకోసం ఆనంతపురంనుంచి ఫోన్ చేయవలసిందిగా ఆ "తివారీ" తనను కోరాడని, చెప్పాడు. అయితే తాను అనంతపురం వెళ్ళలేదని అన్నారు.

రెండురోజుల విశ్రాంతి

విశ్రాంతికోసం ఇక్కడినే మరి రెండు రోజులు వుండదలచుకున్న శ్రీ సుబ్బారెడ్డి, చర్చలలో కాలాన్నారం, ప్రత్యేకాంధ్ర ఏర్పాటు విషయమై నిర్ణయంలో జరుగుతున్న జాగు ప్రజాబాహుళ్యంలో కాంగ్రెస్ పలుకుబడిని దెబ్బ తీసివేస్తున్నదని ఆయన అన్నారు.

'కాంగ్రెసుకు రాజీనామాలు చేసినా మేము కాంగ్రెసు వాదులమే'

కాంగ్రెస్‌నుంచి తాను, ఇతరులు రాజీనామాలు చేసినప్పటికీ తాము కాంగ్రెస్ పక్షంలోనే కొనసాగగలమని, ఇప్పటికి తమ రాజీనామాలను అధిష్ఠానవర్గం ఆమోదించివుండలేదని శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించాడు.

ప్రధానికి వ్యతిరేకులము కాము

తాను, తన సహచరులు కాంగ్రెసుకు గాని, శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వానికిగాని వ్యతిరేకులం కామని ఆయన చెప్పాడు. తాము ప్రధాని విధానాలను ముఖ్యంగా పేదల, వెనుకబడిన తరగతుల ఉద్ధరణకు ఉద్దేశించిన అభ్యుదయకర సంస్కరణలనుబలపర్చుతున్నాయని ఆయన అన్నారు.

ప్రత్యేక ఆంధ్ర ఏర్పడిన తరువాత కూడా తాము పట్టణ, వ్యవసాయ భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టాలవంటి సంస్కరణలను అమలు జరపడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

ప్రస్తుత ఉద్యమం విషయం ప్రస్తావిస్తూ, ఆయన "నేనుగాని, నా ప్రతినిధిగాని చర్చలకు ఢిల్లీ వెళ్ళడంలేదు. అయితే వ్యక్తిగత హోదాలో ఢిల్లీ వెళ్ళడానికి ఎవరికైనా స్వేచ్ఛవుంది" అన్నారు.

ప్రధాన మంత్రి నుంచి చర్చలకు ఆహ్వానం అందినప్పుడు మాత్రమే తాను ఢిల్లీ వెళ్లగలనని శ్రీ సుబ్బారెడ్డి పునరుద్ఘాటించాడు.

ఇది ప్రతిష్ఠకు సంబంధించిన సమస్య కాదు. మూడవ మార్గంద్వారా కాకుండా ప్రధానితోనే ప్రత్యక్షంగా చర్చించాలని తాము కోరుతున్నామని ఆయన అన్నారు.

ఒకవేళ ప్రధాని నుంచి ఆహ్వానం అందిన, తన సహచరులతోను, ఇతరులతోను సంప్రతించడానికి రెండు రోజుల వ్యవధి వస్తుందని అన్నారు.

"నాకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం అన్నా, ప్రధాన మంత్రి అన్నా అమితమైన గౌరవం వుంది. ప్రధానివద్ద నా ఫిర్యాదల్లా ఆంధ్ర సమస్యను పరిష్కరించడంలో ప్రధాని చూపిన కాలాన్నారమే"నని ఆయన చెప్పారు.

రాష్ట్ర విభజన సమస్యపై రాష్ట్ర కాంగ్రెస్ సభలో రహస్య బ్యాలెట్‌కు మీరు అంగీకరిస్తారా అని ప్రశ్నించగా అందుకు తన

(మిగతా 8 వ పేజీలో)

రాష్ట్ర విభజన కోరే పక్షాల నాయకులతో రౌండ్‌టేబుల్ సభ

ప్రధానికి రిపబ్లికన్ పార్టీ నాయకురాలు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 8— సత్వరం ఒక నిర్ణయం చేయడానికి రాష్ట్ర విభజనను కోరుతున్న అన్ని పక్షాల నాయకులతో ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జె ఈశ్వరీబాయి నేడు ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

నేడిక్కడ చేసిన ఒక ప్రకటనలో, కేంద్ర నాయకత్వం అంతిమ వైఖరి, పార్టీ దృక్పథంతో పరిస్థితిని చూడడంవల్ల రాష్ట్రంలో ఇటువంటి ప్రతిష్టంభన ఏర్పడిందని ఆమె అన్నారు.

పశ్చిమ జర్మనీకి చెందిన ఒక కంపెనీ బెంగుళూరులో ప్రభుత్వరంగంలో కొత్తగా స్థాపించిన ఎలెక్ట్రిక్ ఫ్యాక్టరీ నుంచి 50 లక్షల విలువగల మోటార్లను వస్తువులు చేసి కొనడానికి అంగీకరించింది.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ విజయవాడ పట్టణ కళాకారులు ఊరేగింపు జరిపినప్పటి ఫొటో

"ఆంధ్రప్రదేశ్ విభజన జరగకపోతే ప్రమాదం"

జనసంఘం వర్కింగ్ కమిటీ హెచ్చరిక

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కమిషన్ నియమించాలని తీర్మానం

కాన్పూర్, ఫిబ్రవరి 8— తక్షణమే ఆంధ్రప్రదేశ్ విభజన జరగాలి. ఆలస్యమేమైనా జరిగితే ఇప్పటికే క్షీణిస్తున్న పరిస్థితి మరింత దిగజారిపోతుందని అఖిలభారత జనసంఘం కార్యవర్గం తీర్మానించినట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. భండారీ విన్న వించటంలో.

ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పాటు చేయవలెనంటూ పెక్కు ప్రాంతాలలో ప్రజలు చేస్తున్న ఆందోళనలను విస్పష్టీకరంగాను, శాస్త్రీయపద్ధతిలోను పరిశీలించడానికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు రెండవ సంఘాన్ని నియమించవలెనని పార్టీ కోరింది.

పార్టీ వివరీ సమావేశానికి దేశ పరిస్థితిపై సమర్పించే తీర్మానాన్ని వర్కింగ్ కమిటీ ఆమోదించింది. పార్టీ స్థాయీ సమావేశం శుక్రవారం జరుగుతుంది.

రెండవ సంఘం నూతన రాష్ట్రాల అవతరణకై అధికాభివృద్ధి, పరిపాలన సౌలభ్యాల ప్రాతిపదికపై సిఫారసులు చేయవలెనని సూచించింది.

ఈ కమిషన్ చేసే సిఫారసులకు ప్రభుత్వం కట్టుబడి వుండాలని తీర్మానం సూచించింది.

కార్యవర్గం జరిపిన చర్చల గురించి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ భండారి విలేకరులకు తెలియజేశారు.

జనసంఘం అధ్యక్షుడుగా కొత్తగా శ్రీ ఎల్.కె. అద్వాని ఎన్నికైనారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కల్లోలం రాష్ట్ర విభజనవల్లనే సమసిపోగలదని శ్రీ అద్వాని అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నాడు.

కార్యవర్గం దేశంలోని పరిస్థితిపై ఆమోదించిన తీర్మానంలోని ఇతర అంశాలు:

దేశంలోని ఇతర రాష్ట్రాలలోనూ జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రానికి సమాన ప్రతిపత్తి ఇవ్వడానికి రాజ్యాంగంలోని 370 వ సూత్రాన్ని వర్తింపచేయకూడదు.

కొత్తగా ప్రెసిడెంటు మిషన్ ఏర్పాటు చేయాలి.

పార్టీల ఫిరాయింపులను నిషేధించడానికి చట్టం చేయాలి.

లోకపాల్, లోకాయుక్తలనిర్మాణ ఆలస్యం చేయకుండా ఆమోదించేయాలి. అటువంటి చట్టంనుంచి ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులను మినహాయించాడు.

విదేశద్రవ్యం, విదేశ తరపత్రాల సంపదీని అరికట్టాలి.

పి. టి. ఐ. విలేకరి ఇలా వ్రాశాడు :

రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించేటప్పుడు భాషకూడా ప్రధానమైన ప్రాతిపదిక కావాలని శ్రీ భండారి అన్నాడు.

అయితే మొదటి కమిషన్ భాషను మాత్రమే ప్రాతిపదికగా తీసుకొనినట్టుగా రెండవ కమిషన్ వంగ్రహించరాదు.

ఆంధ్రప్రదేశ్ విభజనను రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘానికి నివేదించకుండా తక్షణమే ఏర్పడించాలని పార్టీ పై ఖరిని స్పష్టం చేశాడు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇతర రాష్ట్రాల పరిస్థితి కంటె భిన్నమైనదనుటవల్లనే తక్షణం రాష్ట్ర విభజన జరగాలని అయిన నూనిచాడు.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య సమస్య ఒకే రాష్ట్రంలోని పౌరుల మధ్య విభజనను సృష్టించిందని శ్రీ భండారీ పేర్కొన్నాడు.

తుమ్మల చౌదరి అరెస్టు

గుంటూరు, ఫిబ్రవరి 8—గుంటూరులో నేటి ఉదయం ప్రత్యేక ఆంధ్రోద్యమ నాయకులు శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ ఎస్. పీతాదారి, శ్రీ పూర్ణచంద్రరావులను అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టుచేశారు.

ఈ ముగ్గురిని మచిలీపట్నం జైలుకు తీసుకొనిపోయారు.

ఆర్. టి. సి. డిపోవద్ద మహిళల పికెటింగు

ఆర్.టి.సి. డిపోవద్ద నేడు పెక్కు మంది మహిళలు పికెటింగ్ చేశారు. ఈ సందర్భంలో 12 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు.

నెల్లూరులో నల్గురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 8 — నెల్లూరులో నిన్న రాత్రి జనసంఘం సభ్యులు నలుగురిని శ్రీయుతులు సి.హెచ్. చెన్నకేశవులు, టి.వి. నారాయణ, మెంటా చెల్లయ్య, నాథ సుబ్రహ్మణ్యంలను అరెస్టు చేశారు.

నిడుబ్రోలులో శ్రీ వెంకటేశ్వర్లు అరెస్టు

పొన్నూరు, ఫిబ్రవరి 8— ఆంధ్రసేన నిడుబ్రోలు యూనిట్ అధ్యక్షుడు శ్రీ కొవ్వ రాజు వెంకటేశ్వర్లును ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద గత రాత్రి అరెస్టు చేసి గుంటూరు తీసుకొని వెళ్ళారు.

ఒకవైపున చర్చలకు విజ్ఞప్తిచేస్తూ మరొకవైపున ఉద్యమ నాయకులను అరెస్టు చేయడాన్ని శ్రీ వెంకటేశ్వర్లు, ఆంధ్రసేన కోశాధికారి శ్రీ పామర్తిపాటి శంకరరావులు ఖండించారు.

ఢిల్లీలో ఎట్టి చర్చలైన డిటెన్యూల విడుదల, సి. ఆర్. పి. ఉపసంహరణ తర్వాతే మాత్రమే జరగాలని వారు కోరారు.

గుంటూరు జిల్లా మంగళగిరిలో నిన్న ఆందోళనకారులు పోస్టు, టెలిగ్రాఫ్ సామగ్రిని ధ్వంసం చేశారు.

పొందూరు ఎక్స్ఛేంజి పూర్తిగా దగ్ధం

మైదకూరు సబ్-పోస్టాఫీసు కూడా

విశాఖపట్నం, ఫిబ్రవరి 8— శ్రీకాకుళం జిల్లాలోని పొందూరువద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు నేడు నిప్పుపెట్టి మొత్తం సామాగ్రిని దగ్ధం చేసినట్టు ఇక్కడికి అందిన అధికార సమాచారం తెలుపుతున్నది.

ఎక్స్ఛేంజినుంచి వర్షిలరేసు పూర్తిగా బయటపడేసి బస్‌స్టాండ్ వద్ద వాటికి నిప్పు అంటించారు.

మైదకూరు పోస్టు ఆఫీసు దగ్ధం

కడప, ఫిబ్రవరి 8— కడప జిల్లాలోని మైదకూరు సబ్ పోస్టాఫీసును కొంతమంది నిప్పు పెట్టి పూర్తిగా తగులబెట్టారు. ఈ పనిని తెల్లవారుజామున మూడుగంటల వేళ జరిగింది.

ఈ విషయం సబ్-పోస్టుమాస్టర్ శ్రీ ఏసుర్త్నం పత్రికల వారికి తెలిపారు.

నలుగురు వ్యక్తులు పోస్టుఆఫీసుకు వచ్చి తాము అర్జెంటు ట్రంక్‌కాల్ బుక్ చేయాలని చెప్పి వాచ్‌మన్‌ను లేపారు.

అయితే మీరు బయటనే వుండండని చెప్పి పోస్టుమాస్టర్‌ను నిద్రలేపడానికి వాచ్‌మన్ వెళ్ళాడు.

వాచ్‌మన్ బయటకు వచ్చేసరికెల్లా నలుగురు వ్యక్తులు ఆఫీసు ఆవరణం గోడ ఎక్కడంతో వాచ్‌మన్, పెద్దగా కేకలు పెట్టాడు.

అప్పటికే పోస్టు మాస్టర్ ఆఫీసుగదిలోకి వచ్చి, ట్రంక్‌కాల్ బుక్ చేయడానికి కుర్చీలో కూర్చొన్నాడు. అప్పుడు నలుగురు వ్యక్తులు వెళ్ళి ఆఫీసును తగులపెట్టడానికి వచ్చాంగాని, కాల్ బుక్ చేయడానికి కాదని చెప్పాడు. వెంటనే గదినుంచి బయటకు వెళ్ళిపోవలసిందిగా ఆయనను కోరారు.

వలదు, వలదని పోస్టుమాస్టర్ ఎంత మొత్తుకున్నా వారాటాడుడాడు కిరోసిన్ పోసి మొత్తం ఆఫీసును దగ్ధం చేశారు.

ఈ నలుగురుగాక ఆఫీసు బయట మరి 30 మంది వ్యక్తులు, ఒక కారు పున్నట్టు పోస్టుమాస్టర్ తెలిపాడు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన దావణగిరి పంచదార ఫ్యాక్టరీకి శంకుస్థాపనోత్సవం జరపనున్నట్టు బెంగుళూరు వార్త.

"ఢిల్లీ ఆహ్వానాన్ని గురించి సంయుక్త కార్యాచరణ సంఘం చర్చించాలి"

ప్రత్యేక ఆంధ్రోద్యమ నాయకులు శ్రీ తెన్నేటి, శ్రీ లచ్చన్నల స్పష్టీకరణ

రాష్ట్ర విభజనకు సూత్రప్రాయంగా కేంద్రం సమ్మతించనిదే చర్చలు జరుపరాదని శ్రీ విశ్వనాథం సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) విజయనగరం, ఫిబ్రవరి 8—

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిపై చర్చలకు ఢిల్లీ రావాలన్న ప్రధాని ఆహ్వానాన్ని గురించి సంయుక్త కార్యాచరణ సంఘం చర్చించనిదే శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఢిల్లీ వెళ్ళరాదని శ్రీ గొతు లచ్చన్న, శ్రీ తెన్నేటి విశ్వనాథంగార్లు స్పష్టం చేశారు.

ప్రకాశం పార్కులో గత రాత్రి ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, ప్రత్యేక ఆంధ్రనాయకులతో అన్ని సమస్యలగురించి చర్చలను ప్రధాని సిద్ధంగా వున్నారన్న వార్తలను గురించి ప్రస్తావిస్తూ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరిస్తే తప్ప కేంద్రంతో చర్చలు ప్రారంభించే సమస్య లేదని ఆయన చెప్పినప్పుడు ప్రజలు సుదీర్ఘమైన హర్షధ్వానాలు చేశారు.

నాయకులను అరెస్టు చేయడం, పెద్ద ఎత్తున రాష్ట్రానికి సైన్యాన్ని తరలించడం ద్వారా ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం యత్నిస్తున్నది.

పాలనా యంత్రాంగాన్ని స్తంభింపచేయడానికి సమైక్యంగా కృషి చేయాలని శ్రీ తెన్నేటి విజ్ఞప్తి చేశారు.

అతిత్వరలోనే ప్రత్యేకరాష్ట్ర సాధన సాధ్యమని ఆయన అన్నారు. ఎమ్. జి. ఓ. లను, విద్యార్థులను ఆయన అభినందిస్తూ సమ్మెలో చేరని మిగిలిన ఉద్యోగులుకూడా సమ్మెలో చేరాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

సభకు అధ్యక్షత వహించిన విశాఖపట్టణం కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. శాస్త్రి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ వర్తనను విమర్శించాడు. ప్రభుత్వ

(మిగతా 8 వ పేజీలో)

'గ్రెగ్' ఫైచర్‌ల సెంచరీలు

బొంబాయి ఫిబ్రవరి 8 — ఇండియా, ఎం. సి. సి. ల మధ్య జరుగుతున్న క్రికెట్ టెస్టు పోటీలో టాస్‌గ్రెగ్. ఫైచర్‌లు ఇరువురు సెంచరీలు చేశారు. టీవీ సాయంత్రం 4.30 గంటలకు ఇంగ్లండ్ జట్టు నాల్గు వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. గ్రెగ్ 115 పరుగులు ఫైచర్ 100 పరుగులు చేసి ఇంకా బ్యాట్ చేస్తున్నారు.

హైదరాబాద్‌లో 13 మంది సమితి సభ్యుల అరెస్టు

ప్రత్యేక తెలంగాణా కోరుతూ సచివాలయం వద్ద సత్యాగ్రహం చేసినందుకు

హైదరాబాద్, ఫిబ్రవరి 8— ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని కోరుతూ నేటి ఉదయం ఇక్కడ రాష్ట్ర సచివాలయం ఎదుట సత్యాగ్రహం చేసినందుకు పోలీసులు పదమూడుమంది తెలంగాణా ప్రజాసమితి సభ్యులను, సమాజ్‌వాది యువజన సభ వలంటీర్లను అరెస్టు చేశారు.

ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు ఫోరం అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ముగ్గురు పార్లమెంటు సభ్యులతో సభ సుమారు 300 మంది వాలంటీర్లు నేటి ఉదయం తమ 24 గంటల నిరాహార దీక్షలు విరమించారు.

ఇంట నగరాలలో అనేక శిబిరాలలో రెండవ దశం రిలే నిరాహారదీక్ష ప్రారంభించింది.

తెలంగాణా ప్రజా సమితి నాయకుడు శ్రీ ఇ.మి. పద్మనాభన్ వారం రోజుల నిరాహార దీక్ష ప్రారంభించి నేటితో మూడు రోజులైంది.

రష్యాతో సాంస్కృతిక ఒప్పందం

మాస్కో, ఫిబ్రవరి 8— ప్రెసిడెంట్ జుబ్రో ప్రత్యేక దూత పీర్జాదా విన్న సోమవారం ప్రభుత్వంతో ఒక సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు చేశారు.

పట్టణంలో బంద్‌లు నిర్వహణ

పట్టణ కార్యాచరణ సమితిలో సంప్రదించాలని అమరసేన విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 8— బందులు క్రమ పద్ధతిలో విజయవాడ పట్టణంలో అన్ని సంఘాలు పాటించుటకుగాను ముందుగా పట్టణ కార్యాచరణ సమితికి తెలిపి ఆ పైన ప్రకటించవలసినదిగా "అమరసేన" తెలియచేసింది.

నిర్యాణం

మా సోదరుడైన శ్రీ పిన్నమనేని వెంకటకృష్ణారావుగారు ది 5-2-73 సోమవారం సా॥ గం॥ 7-15కు స్వర్గస్థులైరి. 14-2-73 బుధవారంనాడు తమిరిశ గ్రామంలో పెద్దకర్మ జరుగును. బంధుమిత్రులకు ఇందుమూలముగా తెలియపర్చడమైనది. ఇట్లు : సోదరుడు :

జననం: 1-7-1910; మం॥ 5-2-73

భార్య : వరలక్ష్మి. పిన్నమనేని శేషాద్రి, కుమార్తెలు: రావి రత్నాంబ; అట్లూరి లలితాంబ రావి పద్మ; పిన్నమనేని పార్వతి.

అల్లుళ్లు: రావి సీతారాములు; అట్లూరి పురుషోత్తమప్రసాద్; రావి శివరామకృష్ణప్రసాద్. వినతల్లి: మాతమ్మ; సోదరుడు: కాతిపేని సూర్యనారాయణ.

మరణం

శ్రీ సూర్యదేవర రాజాగారు

ది. 4-2-73 మధ్యాహ్నం 4 గంటలకు దివంగతులైనారు.

పెద్దకర్మ ఈ నెల 13, 14 మంగళ, బుధవారములలో తుమ్మపూడిలో మా వ్యవగృహమందు జరుగును

దుఃఖసముద్రములో వున్న

భార్య : విశాలాంబాదేవి.

కుమారుడు : శీతాంశుకుమార్

ముగ్గురు కుమార్తెలు మరియు బంధు మిత్రులు.

1973 ఫిబ్రవరి 9 శుక్రవారం
శ్రీ వికారి నామ సంవత్సరం మాఘ శుద్ధ షష్ఠి
షష్ఠి: ఉ॥ 10–28 అశ్విని: సా॥ 6–08
వర్జ్యం: సా॥ 2–17 నుంచి 3–49 వరకు
రా॥ 3–16 నుంచి 4–47 వరకు

* * * *

1973 ఫిబ్రవరి 10 శనివారం
శ్రీ వికారి నామ సంవత్సర మాఘ శుద్ధ సప్తమి
సప్తమి: ఉ॥ 8–34 తరణి: సా॥ 4–56 అష్టమి తె॥ 6–34
వర్జ్యం: తె॥ 4–15 నుంచి 5–45 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండో-నేపాల్ సంబంధాలు

ఎంత పెద్ద దేశమైనా సరే. తన ఇరుగు పొరుగున గల చిన్న దేశాలతో సన్నిహిత స్నేహ సంబంధాలను నెలకొల్పుకొనక పోవడం రాజనీతిజ్ఞత అనిపించుకోదు. అయితే, దూరదేశాలతో కంటె ఇరుగుపొరుగు వాటితోనే కలతలు, స్పర్ధలు సంభవించడానికి అధికంగా అవకాశం వుంటుంది.

అదృష్టవశాత్తు, ఇండియా, నేపాల్‌ల మధ్య పెద్ద సమస్యలేమీ లేవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి బుధవారంనాడు ఖట్మండులో అన్నారు. ఇది నిజమే. ప్రస్తుతం ఇండియా, నేపాల్‌లమధ్య పూర్తి స్నేహ సంబంధాలు, పరస్పరావగాహన నెలకొని వున్నాయి. వీటిని మరింతగా పెంపొందించడానికే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తుతం నేపాల్‌లో పర్యటిస్తున్నారు.

అయితే, ఉభయ దేశాల మధ్య పరస్పరానుమానాలు, అపోహలు పొడచూపిన సందర్భాలు, అవి ఒక్కొక్కసారి కొంత తీవ్రమైన ఆరోపణలకు దారితీసిన సందర్భాలు గతంలో లేకపోలేదు. నేపాల్ రెండు పెద్ద దేశాల మధ్య—ఇండియా, చైనాల మధ్య—వున్న చిన్న దేశం. అందువల్ల రెండింటితోను అది స్నేహ సుహృద్భావాలతో మెలగవలసిన అవసరం వున్నది. కాని, ఒక్కొక్కసారి నేపాల్ ఇండియాతో కంటె చైనాతోనే ఎక్కువ సన్నిహితంగా మెలగుతున్నదేమో నని అనుమానం కలిగే విధంగా ప్రవర్తించడం జరిగింది. ముఖ్యంగా ఇండియా–చైనా యుద్ధం తర్వాత నేపాల్ నాయకుల ప్రకటనలు, ప్రవర్తన ఇట్టి అనుమానానికి హెచ్చుగా ఆస్కారం కలిగించాయి.

పోతే, ఇండియా తమపట్ల "బిగ్ బ్రదర్" ధోరణిలో ప్రవర్తిస్తున్నట్టు నేపాల్ నాయకులు భావించడం, తమ దేశపు ఆంతరంగిక వ్యవహారాలలో, ముఖ్యంగా దాని రాజకీయ వ్యవస్థ విషయంలో జోక్యం చేసుకొంటున్నట్టు వారు తరచుగా తీవ్రారోపణలు చేయడం కూడా గతంలో జరిగింది.

పీటికితోడు వాణిజ్య సంబంధాల విషయంలో కూడా ఉభయ దేశాలమధ్య కలతలు పొడచూపాయి. ఒకానొకదశలో పరస్పరానుమానాలు తీవ్రమై, నేపాల్ భారతీయ సైనిక శిక్షకుల బృందాన్ని అర్ధంతరంగా దేశం విడిచి పోవలసిందిగా ఆదేశించడం జరిగింది.

అదృష్టవశాత్తు, ఇట్టి అపోహలు, అనుమానాలు, కలతలు అన్నీ ప్రస్తుతం తొలగిపోవడం ముదావహం. కడచిన పాతికేళ్ళలో ఎన్ని మనఃక్లేశాలు సంభవించినా ఇండియా నేపాల్ ఆర్థికాభివృద్ధికి తాను చేయవలసిన సహాయాన్ని ఎన్నడు విరమించలేదు. ప్రాజెక్టుల నిర్మాణానికి, ఇంకా ఇతర విధాలుగా ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని ఇండియా కొనసాగిస్తూనే వచ్చింది. ఇంకా కొనసాగించబోతున్నది కూడా.

నేపాల్ ఆంతరంగిక రాజకీయ వ్యవస్థ ఎట్టిదైనా దానితో ఇండియాకు ప్రమేయం లేదు. దానితో నిరంతర స్నేహాన్నే మనం కోరుతున్నాము. ఉపఖండంలోని అన్ని దేశాల మధ్య శాంతియుత సహజీవనం, పరస్పర సహకారం సుస్థిరంగా నెలకొనడంపైనే వాటి పురోగతి ఆధారపడివుంది. ప్రధాని శ్రీమతి గాంధి ప్రస్తుత పర్యటన ఇండియా, నేపాల్‌ల మధ్య స్నేహ సహకారాలను మరింత పటిష్ఠం చేయగలదని ఆశించవచ్చు.

జిల్లా స్థాయిలో సంయుక్త సహాయక సంఘాలు

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలోని అన్ని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 8 — సమ్మె చేస్తున్న ఉద్యోగులకు సహాయం చేసే నిమిత్తం విధుల బహిష్కారాలు జిల్లా స్థాయిలో సంయుక్త సహాయ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రత్యేక ఆంధ్ర కోసం ఆందోళన చేస్తున్న కాంగ్రెసు, కాంగ్రెసేతర రాజకీయ సంఘాలను ఆంధ్రప్రదేశ్ సంఘం కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఈ కమిటీలో ఉద్యోగుల ప్రతినిధులను ఇద్దరినికూడా చేర్చుకోవాలని సూచించారు.

గుంటూరు జిల్లా నర్సరావుపేటలో ఫిబ్రవరి రెండు, మూడు తేదీలలో ఎన్. జి. ఓ. ల కార్యవర్గం సమావేశమై ఎన్. జి. ఓ. లకు సహాయం చేయగలమని పెద్ద వాగ్దానాలు జేసింది.

షరతులు లేకుండా చర్చకు నాయకులు ఒప్పుకుంటే...

వారిని ఆంధ్రలో కాలుపెట్టనివ్వబోమని విశాఖలో విద్యార్థి ప్రతినిధుల హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8— ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులకు వ్యతిరేకంగా విశాఖజిల్లా కలెక్టరు తీసుకుంటున్న చర్యలను ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల సంయుక్త కార్యాచరణ సంఘం ఖండించింది.

మరిన్ని అవాంఛనీయ సంఘటనలు జరగిదానికి ముందే ఆయనపై చర్య తీసుకోవాలని సంఘం, గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి చేసింది.

ప్రత్యేకరాష్ట్రం మినహా మరేదీ తమను సంతృప్తిపరచజాలదని ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వరవిశ్వవిద్యాలయాల సంయుక్త కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ బి. అశోకరెడ్డి, ఆంధ్ర యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి.ఎ. సత్యమూర్తి, మరి ముగ్గురు నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంచేశారు.

ఆంధ్ర సమస్యపై చర్చలు జరపడానికి ముందు కేంద్రం ప్రత్యేకాంధ్ర కోర్కెను సూత్రప్రాయంగా అంగీకరించి, సి.ఆర్.పి.ని ఉపసంహరించాలని వారు కోరారు. పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని, డిటెన్యూలను విడుదలచేయాలని కూడా వారు కోరారు.

పై కోర్కెలను కేంద్రం అంగీకరించకుండానే ఆంధ్రోద్యమ నాయకు లెవరైనా చర్చలకు వెళ్ళేపక్షంలో వారిని విద్యార్థి లోకం క్షమించదని, వారు తిరిగి ఆంధ్రలో కాలూనడానికి కూడా అనుమతించదని వారు హెచ్చరించారు.

విద్యార్థి నాయకులు శ్రీ అగస్టీన్, శ్రీ హరిబాబు, శ్రీ వెంకయ్య నాయుడుల అరెస్టును ఖండిస్తూ, అరెస్టుల ద్వారా విద్యార్థులను, ప్రజలను రెచ్చగొట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఎన్. జి. ఓ. లకు వసువుల వసూళ్ళు

సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లు, నాల్గవ తరగతి ఉద్యోగుల సహాయార్థం ఆంధ్ర విద్యార్థి యువజన పరిషత్తు వస్తువుల సేకరణను ప్రారంభించింది.

విద్యార్థులు, ప్రజలను అరెస్టుచేయడాన్ని పరిషత్తు ఖండించింది. ఈ నెల అయిదవ తేదీన జిల్లా కలెక్టరు ప్రదర్శించిన వైఖరినికూడ తీవ్రంగా విమర్శించింది.

అమెరికా వియత్నాం వైఖరిపట్ల ప్రధాని ఇందిర వ్యాఖ్యలు

వాషింగ్టన్ వర్గాల ఆగ్రహం

న్యూయార్క్, ఫిబ్రవరి 8—ఒకే ఆసియా అసెంబ్లీ సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వియత్నాంలో అమెరికా విధానాలపై చేసిన వ్యాఖ్యలను అమెరికా అధికార వర్గాలవారు విమర్శిస్తున్నారు.

శ్రీమతి గాంధి వ్యాఖ్యలపట్ల అమెరికా ప్రభుత్వం ఆగ్రహం విదేశాంగ శాఖ ప్రతినిధి ఛార్లెస్ బ్రే పత్రికా గోష్ఠిలో వ్యక్తమైనది.

ఛార్లెస్ బ్రే విన్న పత్రికలవారితో మాట్లాడుతూ, రెండు దేశాలమధ్య సంబంధాలను మెడుగుపరచుకొనాలన్న ఆకాంక్షతో ఇండియా వున్నట్టు న్యూఢిల్లీనుంచి వస్తున్న వార్తలకు విరుద్ధంగా వున్నాయని అన్నారు

ఈ విషయాన్ని భారత రాయబారి శ్రీ ఎల్. కె. ఝా దృష్టికి తీసుకొనిరావలసిందిగా విదేశాంగశాఖలో దక్షిణ ఆసియా వ్యవహారాలు చూసే సహాయ మంత్రిని విదేశాంగ మంత్రి రాజర్స్ కోరినట్టు తెలుస్తున్నది.

శ్రీ ఝా ప్రస్తుతం వాషింగ్టన్‌లో లేరు.

ఇండియా రెండవ రాజధానిగా హైదరాబాద్

రాష్ట్ర ప్రజలందరికి సమాన హక్కులు కల్పించాలన్న సూచనను చెన్నారెడ్డి వ్యతిరేకత

హైదరాబాద్, ఫిబ్రవరి 8—ఇండియాకు హైదరాబాద్‌ను రెండవ రాజధానిగా చేయాలని, రాష్ట్రంలోని ప్రజలందరికి హైదరాబాద్‌లో సమాన హక్కులు కల్పించాలన్న ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో కలదని వచ్చిన వార్తలను తెలంగాణా నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఖండించారు.

"హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని భావించిన పక్షంలో అట్టి తర్క దుర్దుద్దేశ పూర్వకమైనదిగా భావించి, తెలంగాణా ప్రజలు అట్టి ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించగలరు" అని ఆయన ఒక పత్రికా గోష్ఠిలో స్పష్టంచేశారు.

హైదరాబాద్ నగరం తెలంగాణాకు ఆర్థికంగా కీలకమైనదని ఆయన చెప్పారు.

ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం కాళ్ల రద్దీని తగ్గించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమైన పక్షంలో ముమ్ముందు ఏర్పడనున్న తెలంగాణా రాజధానిగా హైదరాబాద్‌కు కొన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలను తరలించడం హర్షదాయకమేనని డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అడ్‌హాక్ కమిటీ

తాను కోరలేదని శ్రీ జె. చొక్కారావు ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు తిరిగి అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా డాక్టర్ ఎస్. డి. శర్మను తాను కోరినట్టు వచ్చిన వార్తలను తెలంగాణా నాయకుడు శ్రీ జె. చొక్కారావు ఖండించారు.

ఈ విషయమై కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ ప్రకటన చేశారు.

తాను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితిపై తన అభిప్రాయాన్ని తెలియచేసినట్టు శ్రీ చొక్కారావు పేర్కొన్నారు.

విజయవాడ డివిజన్‌లో పెక్కు స్టేషన్‌ల మూసివేత

విజయవాడ, ఫిబ్రవరి 8—ప్రత్యేకాంధ్ర ఆందోళనకారులు విన్న విజయవాడ డివిజన్‌లో ఒంగోలు, కందుకేరు, గుడివాడ, బిట్రగుంట స్టేషన్‌లను, బిట్రగుంట లోకోషెడ్డును, ఏలూరు డివిజనల్ ఇంజనీరు కార్యాలయాన్ని, రాజమండ్రి, విజయవాడ కంట్రోలు ఆఫీసులను, నిడదవోలు క్యాబిన్‌ను మూసివేయించారు.

పెదవడ్లపూడివద్ద బియ్యపు బస్తాలతో వున్న ఒక గూడ్స్‌లైను వ్యాగను ఖద్దరు కొట్టి వుండగా కనుగొనడం జరిగింది. ఒక బియ్యపుబస్తా వ్యాగను ప్రక్కనే పడి వుంది వివరాలు ఇంకా తెలియరాలేదు.

స్లీపర్లకు నిప్పు

గుడివాడ–నూజెళ్ళ నడుమ ఒక బ్రిడ్జి స్లీపర్లకు నిప్పుపెట్టారు.

ఉత్తర వియత్నామ్‌కు కెనడా గుర్తింపు

ఒట్టావా, ఫిబ్రవరి 8 — ఉత్తర వియత్నామ్ ప్రభుత్వాన్ని కెనడా గుర్తించినట్టు విన్న విదేశ వ్యవహారాల మంత్రి మిట్‌చెల్ షార్ప్ ప్రకటించారు.

ఉత్తర, దక్షిణ వియత్నామ్ ప్రభుత్వాలకు సమానమైన దౌత్యప్రతిపత్తి మంజూరు చేయడమే తమ చర్య ఉద్దేశమని శ్రీ షార్ప్ పార్లమెంటులో వివరించారు.

ఫ్లెచర్, టోనీగ్రెగ్‌ల బ్యాటింగ్ ప్రతిభ

టీ విరామ సమయానికి 262 పరుగులు

బొంబాయి, ఫిబ్రవరి 8— ఇండియా-ఎం. సి. సి. ల మధ్య జరుగుతున్న అయిదవ క్రికెట్ టెస్టు పోటీలో ఎం. సి. సి. జట్టు టీ విరామ సమయానికి మొదటి ఇన్నింగ్స్‌లో నాల్గు వికెట్ల నష్టానికి 262 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్ ఫ్లెచర్, గ్రిగ్‌లు అత్యద్భుతంగా బ్యాట్ చేస్తున్నారు.

ఇవాళ ఉదయం అండర్‌వుడ్, అలెన్‌నాట్‌లు బ్యాటింగ్ ప్రారంభించారు. చంద్రశేఖర్ బౌలింగ్‌ను బాతరు చేయకుండా వారిరువురు బ్యాట్ చేశారు. అయితే, త్వరలోనే అండర్‌వుడ్ బేడీ బౌలింగ్‌లో తొమ్మిది పరుగులకు ఔటయ్యాడు.అప్పుడు స్కోరు 67.

ఆ తర్వాత కొద్ది నిమిషాలకే అలెన్‌నాట్ చంద్రశేఖర్ బౌలింగ్‌లో ఎల్. డి. డబ్ల్యు. అయ్యాడు.

ఆ తర్వాత ఫ్లెచర్, గ్రిగ్‌లు అతడ్డు తంగా బ్యాట్ చేశారు. లంచ్ విరామ సమయానికి వారిరువురూ 75 నిమిషాలలో 50 పరుగులు చేశారు

లంచ్–టీ మధ్యకాలంలో ఇంగ్లండ్ జట్టు 133 పరుగులుచేసింది. అంటే 120 నిమిషాలలో ఈ పరుగులు చేశారు.

వీరి స్కోర్ రేటింగ్‌ను అరికట్టడంలో భారతీయ బౌలర్స్ బేడీ చంద్రశేఖర్‌లు విఫలులైనారు.

ఇంగ్లండ్ జట్టు అయిదవ వికెట్ స్టాండులో ఇంత స్కోర్ చేయడం రికార్డుగా భావిస్తున్నారు.

ఇంగ్లండ్ జట్టు త్వరగానే నాల్గు వికెట్లు కోల్పోయినప్పటికీ ఇంగండ్ జట్టును ఫ్లెచర్, గ్రిగ్‌లు కాపాడారు.

రైల్వే కార్యాలయాలు మూసివేత

విజయవాడ, ఫిబ్రవరి 8—

సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ కార్యాలయం టికెట్ బుకింగ్, గూడ్సు షెడ్డులను పూర్తిగా మూసివేస్తున్నట్టు, నేడు డివిజన్‌లో ఎట్టి దుస్సంఘటనలు జరుగలేదని డివిజనల్ సూపరింటెండెంటు తెలియచేశారు.

ఇండియా శాంతి సాధన కృషిలో నేపాల్ చేయూత

ప్రధాని ఇందిర గౌరవార్థం ఖట్మండూలో జరిగిన విందులో శ్రీ కీర్తినిధి బిస్తా హామీ

ఖట్మండూ, ఫిబ్రవరి 8—ఉపఖండంలోను, ఆసియాలోను సుస్థిర శాంతిసాధనకు ప్రధాని ఇందిర చేసేకృషిని పూర్తిగా సమర్థించగలమని నేపాల్ ప్రధాని శ్రీ కీర్తినిధి బిస్తా విన్న హామీఇచ్చారు

ప్రధాని ఇందిర విన్న ఇక్కడకు రాగానే ఇచ్చిన మధ్యాహ్న విందులో నేపాల్ ప్రధాని ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"అగ్నేయ ఆసియాలోని ఒక గొప్ప దేశానికి నాయకురాలైన మీరు ఉపఖండంలోని దేశాల మధ్య సుస్థిర శాంతి, సామరస్యం, మైత్రీపూర్వకమైన సహకార భావాలను కలుగచేయడంలో కీలకమైన పాత్ర వహించవచ్చును" అని నేపాల్ ప్రధాని అన్నారు.

ప్రధాని ఇందిర మాట్లాడుతూ. ఉపఖండంలోని అన్ని దేశాలు పార్శ్వలామ్యాన్ని పరస్పరం గౌరవించుకోకపోతే, పరస్పరం అవిశ్వాసం ప్రబలిన వాతావరణాన్ని విశ్వాసపూర్వకమైన వాతావరణంగా మార్చుకోకపోతే ఉపఖండంలో అభ్యుదయ వుండదని అన్నారు.

ఈ విశ్వాసంతోనే ఇండియా యుద్ధంలో గెలుపొందిన అయిదువేల చదరపు మైళ్ళ పాకిస్తాన్ భూభాగం మంచి వైఖరితోనడానికి సిమ్లాఒప్పందంలో ఏకపక్షంగా విశ్వసించిన దని ప్రధాని ఇందిర స్పష్టం చేశారు.

ఉపఖండంలో శాశ్వత శాంతి ఆక్రమణలోని దేశాలను పరిష్కరించడమేగాక ఆసియాలో సుస్థిరశాంతికి దోహదం చేస్తుందని ఇండియా భావిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.

ఈ విందుకు పాకిస్తాన్, చైనా దేశాల రాయబారులు కూడా హాజరైనారు.

నాయకుల చర్చలు

రెండు దేశాల నాయకులు నేడు జరిపిన చర్చలలో అంతర్జాతీయ పరిస్థితి ముఖ్యంగా ఉపఖండం గురించి ప్రముఖంగా వ్యాఖ్యానకువచ్చింది.

అంతేకాక, రెండు దేశాలవద్ద ఉపయులకుగల అభిప్రాయాలను తెలియజేసుకొన్నారు.

ఉపఖండంలో పరిస్థితి, సమస్యలన్నీ భారత ప్రధాని తన వైఖరిని తెలియజేయగానే, నేపాల్ ప్రధాని శ్రీ బిస్తా చైనాలో తాను జరిపిన పర్యటనానుభవాలను, ఇంకా ఇతర అంశాలను తెప్పినట్టు తెలుస్తున్నది

ప్రధాని ఇందిర పశుపతి ఆలయం సందర్శన

ప్రధాని ఇందిర ఎలాగో అలా వీలుచేసుకొని చరిత్ర ప్రసిద్ధిచెందిన పశుపతినాథుని ఆలయాన్ని సందర్శించారు.

ఆలయానికి రాగానే పూజారి ఆమెకు స్వాగతం చెప్పి ఆమెకు ప్రసాదంఇచ్చి నొసట కుంకుమదిద్దారు.

పూజ అనంతరం పూజారి ఆమెకు ఏకముఖి రుద్రాక్షమాల చూపించారు. అందులో వాగమణి కూడా వుంది.

ప్రధాని ఇందిర 1001 రూపాయలు ఆలయ నిధికి, పూజారికి దక్షిణగా 1001 రూపాయలు సమర్పించారు.

ఖట్మండూ పత్రికలు విన్న మొదటి పేజీలలో ప్రధాని ఇందిర ఫొటోలు వేశాయి. అంతేగాక ఖట్మండూలో ఆమె మొదటిరోజు కార్యక్రమాన్ని ప్రచురించాయి.

'ఆంధ్రుల లక్ష్యసాధనలో సంపూర్ణమైన సహకారం'

గుంటూరులో డి. ఎం. కె. నాయకుని హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 8—"ఆంధ్ర సేవాదళం" అధ్యక్షులు ఎం.ఎల్.ఎ. శ్రీ విశ్వంకరరావు వెంకటరత్నం అధ్యక్షతన గాంధి పార్కులో జరిగిన గొప్ప బహిరంగ సభలో లోకసభలో డి.ఎం.కె. పార్టీ ఉపనాయకులు శ్రీ విశ్వనాథన్ ప్రసంగిస్తూ, నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి రాజకీయంగా అవరోహణ దశ ఏర్పడినది ఆంధ్రలో ఆమె పాదించిన అర్థరహిత పిడివాదాన్ని నేడు కోల్పోతున్నారు ఒక తప్పును కప్పిపుచ్చుకోడానికి హామీలయింటం తప్పులు చేయకుండా ఆమె తన తండ్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అనుభవాన్ని గుర్తుచేసుకొని వెంటనే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ప్రకటించాలి అని అన్నారు.

ఆంతరంగిక భద్రతా చట్టాన్ని చేసేప్పుడు తాము ఎంతో వ్యతిరేకించిన సమయంలో ప్రధాని ఈ చట్టాన్ని రాజకీయంగా ఉపయోగించనని హామీ యిచ్చారట. దానిని ఆమె విస్మరించారని ఆయన ఎద్దేవా చేశారు

రాష్ట్రపతి తమ పదుకుపదివి ఉపయోగించి ప్రధాని అనవసరంగా తనకువలె గొంతు వంకొరకు ప్రాకులాడక వెంటనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించవలెనని, డి. ఎం. కె పార్లమెంటరీ పార్టీ ఆంధ్రుల లక్ష్యసాధనలో సంపూర్ణమైన సహకారాన్ని ఇస్తుందని శ్రీ విశ్వనాథన్ హామీ ఇచ్చారు.

డాక్టరు వి. లలితా చంద్రహాస కుమారి భారతలక్ష్మి, సర్వశ్రీ గుజ్జుల గంగాధరరెడ్డి, ఎం. రాజేశ్వరరావు, మైకేల్ రాజు, వావిలాల సూర్యం కూడా సభలో ప్రసంగించారు.

అరెస్టు

గుంటూరు, ఫిబ్రవరి 8—విన్నఉపయం లిబరేటర్స్ అధ్యక్షులు శ్రీ ఎల్. ఎస్. ఎస్. రాజును ఆంతరంగిక భద్రతాచట్టం కింద పోలీసులు అరెస్టు చేశారు.

సహాయం

గుంటూరు, ఫిబ్రవరి 8— పట్టణ జె. సి. ఏ. కన్వీనర్ శ్రీ జె జకరయ్య ఒక ప్రకటనలో పట్టణంలోని రైల్వే స్టేషన్ కేంద్ర సిబ్బంది 400 రూపాయల రొక్కం. ఇంటూరు గ్రామ ప్రజలు 74 కిలోల 31 వస్త్రాలను అందచేశారని తెలుపుతూ వారికి కృతజ్ఞతలను తెలియచేశారు.

నిరుద్యోగుల సంఘం

గుంటూరు ఫిబ్రవరి 8— జిల్లా నిరుద్యోగుల సంఘం శ్రీ సి హెచ్ శివశంకరరావు అధ్యక్షులు. శ్రీ ఎం. అంజిరెడ్డి కార్యదర్శిగా ఎన్నికైనది.

ఆంధ్రోద్యమంలో తీవ్రంగా పోరాడడానికి పిలుపిస్తూ, అరెస్టులవల్ల, కాల్పుల వల్ల ఉద్యమం ఆగదని హెచ్చరించారు.

కార్యాచరణ సమితి

గుంటూరు, ఫిబ్రవరి 7— మునిసిపల్ సిబ్బంది సంయుక్త కార్యాచరణ సమితి శ్రీ జె దీనదయాళ్ కన్వీనర్‌గా, ఎదిమంది సభ్యులతో శ్రీ డి. ఎల్. శర్మ కోశాధికారిగా. ఎన్నికైనది. ఎన్.జి.ఓ.ల సహాయార్థం సంఘాన్ని ఏర్పరచి విరివిగా విరాళాలు పోగు చేసి. వారికి తోడ్పడవలెనని కోరారు ఆంధ్ర కార్యాచరణ సమితి మునిసిపల్ సిబ్బందికికూడా సహాయపడవలెనని కోరారు. చేబ్రోలు హనుమయ్య అరెస్టుకు విరసనను తెలిపారు.

సాయుధ పోరాటం

గుంటూరు, ఫిబ్రవరి 8—విద్యార్థి నాయకులు శ్రీ ఎం. ఎస్. రామారావు విన్న ఒక ప్రకటనలో "ఉద్యమ నాయకుల అరెస్టులను విరసిస్తూ. ఉదమూర్తి విప్లవ వంథాలో సాయుధ పోరాటం సాగించి, ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని, ఆత్మధైర్యాన్ని అక్షుణ్ణత దీక్షతో నాయకులు లేకపోయినా ప్రజలు నడుపగలరని విరూపి చాలి" అని తెలిపారు.

పోరాటంలో ఉద్యమకారులకు, ఎన్. జి. ఓ. లకు ప్రజలు విరివిగా సహాయం చేయవలెనని. వ్యాపారస్థులు ధరలను పెంచరాదని ఆయన కోరారు.

జనవాక్కం

సోడాల అమ్మకంపై నిషేధం తొలగింపుకు అభ్యర్థన

శాంతి-భద్రతలను కాపాడవలెననే పేరుతో జిల్లా కలెక్టరు ఉత్తర్వు మేరకు గ్యాస్ సోడాల అమ్మకాన్ని నిరోధించారు. గ్యాస్ సిలెండరులను పోలీసువారు స్వాధీన పరుచుకున్నారు.

కలెక్టరు తీసుకున్న ఈ చర్యవల్ల, విజయవాడ పట్టణంలో దాదాపు మూడు వేలమంది కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయారు.

ప్రత్యేక ఆంధ్ర ఆందోళన ప్రారంభమైనప్పటినుంచి పట్టణంలో రాకపోకలు స్తంభించిపోయాయి. హోటళ్లు, బడులు, కర్ఫ్యూలతో గ్యాస్ సోడాలను తిరిగి అమ్ముకునేవారు ఇతరులోల్లు అమ్మేవారు. తమ వ్యాపారాలు ఎడిపోయి ఎస్టులకు గురవుతున్నారు.

ఉదయంనుంచి రాత్రివరకు తిరిగి అమ్మినా రోజులు గడవని ఈ పరిస్థితులలో పూర్తిగా ఈ అమ్మకాన్ని నిషేధించడంవలన మూలిగే నక్కమీద తాటిపండు పడినట్టు తయారైనది వీరి బ్రతుకులు.

అనేకమంది వస్తులతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితిలో ఏమిచేయాలో దిక్కుతోచక బాధపడుతున్నారు. ఈ వ్యాపారంపై ఆధారపడి జీవించేవారు, చాలా బాధలు పడుతున్నారు.

కృష్ణా జిల్లా కలెక్టరు తమ ఉత్తర్వును ఉపసంహరించి, వీరికి జీవనోపాధిని కల్పించవలసినగా విజ్ఞప్తి చేస్తున్నాను.

టి. గాంధి.
నక్కా లక్ష్మణరావు.
అధ్యక్ష. కార్యదర్శులు.
కిల్లి. బీడి. సిగరెట్. సోడా వర్తక సంఘం. విజయవాడ

సమస్యా పరిష్కారానికి దోహదం

ఆంధ్రలో హింసాయుత చర్యలు జరుగుతున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అంటున్నారు. ఈ హింసాయుత చర్యలకు బాధ్యులెవరు? కేవలం ప్రధాని నిరంకుశత్వమే హింసాయుత చర్యలకు మూలకారణం.

శాంతియుతంగా, అహింసా పద్ధతులలో ఆంధ్రులు సమ్మెలు, నిరాహారదీక్షలు చేస్తుంటే సి.ఆర్.పి.ని మిలిటరీని పంపి అల్లకల్లోలం చేశారు. చట్టవిరుద్ధంకాని కర్ఫ్యూలు, 144వ సెక్షన్లు, పోలీసు చట్టాలను విధించి ప్రజలను అష్టకష్టాలపాలు చేశారు.

ప్రజాస్వామ్య పద్ధతులలో వివిధ దేశాలకు న్యాయం చేకూర్చగల శ్రీ ఇందిరా గాంధి తన దేశంలో ఒక సమస్యన్న రాష్ట్రమైన ఆంధ్రదేశంలో ప్రజాస్వామ్యాన్ని చంపివేశారు.

ముక్కుపచ్చలారని ముద్దుల బాలుడు, యువకులు, శ్రీధర్ సి.ఆర్.పి.ల అమానుషాలకు, ఘోరకృత్యాలకు బలిఅయితే సి.ఆర్.పి. వారినే అభినందించారు ప్రధాని.

అన్నివర్గాల ప్రజలు తమకు ప్రత్యేక రాష్ట్రం కావలెనని ఘోషిస్తుంటే. బలవరుస్తుంటే ఇంకా జాప్యం చేయడం రాజనీతిజ్ఞత కాదుకదా, నియంతృత్వం అవుతుంది.

పొట్లూరి సత్యప్రసాద్,
వ్యవస్థాపకాధ్యక్షుడు. ఆంధ్ర విశ్వవిద్యార్థి సంఘం,
లబ్బీపేట. విజయవాడ–10

రాశిఫలం

9–2–1973 శుక్రవారం

శ్రీ వికారి నామసంవత్సర మాఘ శుద్ధ షష్ఠి శుక్రవారం. అశ్విని నక్షత్రం. వివాహాది శుభకార్యాలకు అనుకూల దినం.

మేషం: వృత్తిలో శ్రమ యెక్కువ. ధనాదాయంలో లోటు కనబడుతుంది. అయినా, అవసరమయిన అన్ని బిల్లులు లోటు లేకుండా జరుపుతారు. విలాస వినోదాలెక్కువ.

వృషభం: కొందరు మీ గొరవాన్ని కించపరచాలని చూస్తారు. మీరు వారికి నేర్పుతో గుణపాఠం నేర్పండి. వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. వృత్తిలో ప్రోత్సాహం.

మిథునం: అన్నపానాలు సరియయిన వేళకు దొరకవు. దైవకార్యాలు నిర్వర్తిస్తారు. కొన్ని వ్యవహారాలలో కొత్త చిక్కులు తలెత్తుతాయి. కుటుంబంలో వారికి అనారోగ్యం.

కర్కాటకం: వ్యాపారాలలో కొత్త మనుష్యులు చేరుతారు. వాదవివాదాలలో కష్టంమీద గెలుస్తారు. కుటుంబంలో డబ్బు సమస్య లెక్కువ. చిరాకు కలిగించే ఉత్తరాలు వస్తవి.

సింహం: వ్యవహార రంగంలో అనుకూలత సాధిస్తారు. కాని, అనుకూలంగా వుండి సహాయంచేసే మనుష్యు లుండరు. వృత్తి, వ్యాపారాలు అసంతృప్తికరంగా సాగుతవి.

కన్య: అశాంతి ఎక్కువ. డబ్బు ఖర్చులు ఎక్కువ. కార్యక్రమాలు సక్రమంగా సాగవు. స్వజనంతో తగాదాలు వస్తవి. వృత్తి విరుద్ధాహకరం.

తుల: ఆత్మీయుల అనారోగ్యాన్ని గురించి, డబ్బు ఇబ్బందులనుగురించి తలెత్తిన అశాంతి తగ్గుతుంది. ప్రయాణాలు చేస్తారు. వ్యవహారాలలో గెలుస్తారు.

వృశ్చికం: ఆస్తి సంపాదించుకొనగలుగుతారు. స్వయం కృషివల్ల సంతోషం ఉంటుంది. భోజనంలో వగరు పదార్థాలెక్కువ. బంధువులను ఆదరిస్తారు.

ధనుస్సు: బుద్ధిచాతుర్యంతో వ్యవహారపు చిక్కులను విడదీస్తారు. ఇంట్లో సంతోష కార్యాలు జరుగుతవి కాని, అంత తృప్తికరంగా జరగవు. ఉద్యోగంలో గౌరవం పొందుతారు.

మకరం: మాట నేర్పరితనంతో చక్కదిద్దుకు వచ్చిన సమస్యలను, బంధువులలో కొందరు చాటుగా ఏకకాలం చేస్తారు. వృత్తి వ్యాపారాలలో అనుకున్నంత పెద్ద ఫలితం వుండదు.

కుంభం: ఈరోజు అంతా జోరుగా ఉండదు. అతిగా కష్టపడి సంపాదించిన డబ్బును, వస్తువులను అయిష్టంతో ఖర్చుచేస్తారు. ఆరోగ్యం బాగుండదు. వృత్తి సాధారణం.

మీనం: వృత్తి, వ్యాపారాలలో ఈరోజు బాగా తృప్తికరంగా ఉంటుంది ప్ర

'ముఠా తగాదాలకు స్వస్తి చెప్పాలి'

నాయకులకు తిరుపతి విద్యార్థుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఫిబ్రవరి 8— నెల్లూరులో జరిగిన విద్యార్థుల కేంద్ర కార్యాచరణ సమితి సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని బలపర్చడానికి తిరుపతి విద్యార్థులు ఇక్కడ జరిగిన సమావేశంలో విగ్రయించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమంలో ద్వంద్వ పాత్రను నిర్వహిస్తూ తమ జేబులను నింపుకొంటూ, ఎన్. జి. ఓ. ల సమస్యలను విస్మరిస్తున్న రాజకీయవాదులతో సహకరించకుండా వుండడానికి వారు నిర్ణయించుకొన్నారు.

ముఠా రాజకీయాలలో మునిగి తేలుతున్న స్థానిక రాజకీయవాదుల పై బరిని తిరుపతి విద్యార్థుల సమావేశం ఖండిస్తూ, ఆంధ్ర ప్రాంతంలో ఇప్పుడు కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమంలో కలసి పనిచేయడానికి విభేదాలు విస్మరించి సంఘటితం కావాలని వారికి విజ్ఞప్తి చేసింది.

ఎన్. జి. ఓ. లకు విరాళం యివ్వడానికై 50 వేల రూపాయలకు లెగ్గకుండా నిధులు సమకూర్చాలని సినీకళాకారులు శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, శోభన్‌బాబులకు విజ్ఞప్తిచేస్తూ తిరుపతి విద్యార్థులు ఒకతీర్మానం చేశారు. ఆవిధంగా నిధులను సమకూర్చకపోతే మీరు నటించిన చిత్రాలను సినీథియేటర్లలో ప్రదర్శించకుండా చేస్తామని, ముగ్గురు సినీకళాకారులకు హెచ్చరిక చేశారు.

ఈ సందర్భంలో 1969 వ సంవత్సరంలో తెలంగాణాకు వారు విడివిడిగా 5 లక్షల రూపాయలమేరకు విరాళం యిచ్చిన విషయాన్ని వారికి గుర్తు చేశారు.

స్థానిక విద్యార్థులు తిరుపతి పురవీధులలో ఊరేగింపు జరిపారు. వారు ఊరేగింపుగా తిరుపతిలోని కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం, సెంట్రల్ స్కూలు భారీబోర్డులకు, అన్ని బ్యాంకులకు, సహకార బ్యాంకులకు టి.టి.డి. సంస్థలకు వెళ్ళి వాటిని మూసివేయాలని వత్తిడి చేశారు.

తిరుపతి పట్టణ పౌరులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని ఉద్యమాన్ని పూర్తిగా బలపర్చడంతోపాటు ఇక్కడ జరిగే మత సంబంధమైన ఉత్సవ కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగడానికి తోడ్పడుతున్నారు.

'ప్రధాని వైఖరివల్ల అంతర్యుద్ధ పరిస్థితులు'

ఏర్పడగలవని ఆంధ్ర సేన నాయకుని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 8— రాష్ట్ర "ఆంధ్ర సేన" ఉపాధ్యక్షులు శ్రీ వి. సూర్యభాస్కరరావు ఈ కింది ప్రకటనను విడుదల చేశారు:

"దేశాన్ని ఎదుర్కొంటున్న నేటి ఆంధ్ర సమస్య వంటి సమస్యలన్నిటి ప్రధాని ఇందిర నియంతృత్వ వైఖరివి. ఆంధ్రోద్యమం గురించి అమె ఇటీవల చేసిన ప్రకటనలే వెల్లడిస్తున్నాయ"ని చెబుతూ ఆయన ఇలా అన్నారు:

"తానొక పరైనా, సూత్రబద్ధురాలైన ప్రజాస్వామ్యవాదినని బయటి ప్రపంచానికి కనబడేటట్టు ఆమె వ్యవహరిస్తూంటుంది. కాని తన దేశంలో మాత్రం ఆమె వచ్చి నియంతలా వ్యవహరిస్తున్నది. శ్రీమతి ఇందిర దించిన సి. ఆర్. పి. యే ఆంధ్ర ప్రాంతంలో వేడు చిక్కులకు, గూండా చర్యలకు ప్రధాన కారణం.

"ప్రత్యేకాంధ్రోద్యమ కారులు అట్టి చర్యలలో పాల్గొనకుండా ప్రశాంతంగా తమ ఆందోళనను కొనసాగిస్తూ వున్నారు. అయినప్పుడు ఆమె నేడు పాగిస్తున్న ప్రభావం తనకేగాక, భారత ప్రజలకే సిగ్గుచేటైనది.

"ఇక ఆమె వినాదాలను, గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు విశ్వసించేదశ దాటిపోయింది. ప్రధాని ఇదే విధంగా దుర్బుద్ధితో కూడిన విధానాలు కొనసాగిస్తూపోతే దాని ఫలితంగా త్వరలో దేశంలో అంతర్యుద్ధం ఉద్భవించవచ్చు. తద్వారా దేశం దక్షిణ ఉత్తరభారత భాగాలుగా విడిపోవచ్చు నని నేను హెచ్చరిస్తున్నాను. ఒక రోజున ప్రజలు ఆమె ఎత్తుగడలనే త్రిప్పికొట్టగలరు"ని అయన అన్నారు.

కాబట్టి త్వరగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పరచాలని కోరారు."

శ్రీ శరన్‌కు ఎం. పి. సలహా

సమ్మెచేస్తున్నవారికి బదులుగా రిటైరైనవారిని చేర్చుకొనాలని

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— సమ్మె చేస్తున్న ఉద్యోగులు కొందరు, విద్యుత్ ఉద్యోగులతోసహా సమ్మెను విరమించి, వెంటనే డ్యూటీలోకి చేరాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

లేకపోతే, రిటైరు అయి చాలీ చాలని పెన్షన్‌తో కాలం వెళ్ళదీస్తున్న ఉద్యోగులను చేర్చుకోవాలని గవర్నర్ సలహాదారుకు ఆయన సూచించాడు.

ఇప్పుడు ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు వారైన వంశ్యులో రిటైర్ అయిన వారు, వారిలో ఇంజనీర్లు కూడా వున్నారని ఆయన అన్నాడు.

ఈ సూచన పరైనది కాదని భావిస్తే నిరుద్యోగులుగా వున్న యువ ఇంజనీర్లను ఉద్యోగాలలోకి చేర్చుకోవాలని శ్రీ గోపాల రెడ్డి సూచించాడు.

ఇటీవల ఆంధ్ర ప్రాంతంలో విద్యుత్ ఉద్యోగులు, ఇప్పుడు తెలంగాణాలో ఉద్యోగులు సమ్మె చేయడంవల్ల అయన తీవ్ర నిరసన తెలియజేశారు.

తిరుచిరాపల్లి-రేణిగుంట రైలు డ్రైవర్, ఫైర్‌మెన్‌కు బహుమతులు

అధికారుల నిర్ణయం

మద్రాసు, ఫిబ్రవరి 8— మొన్న రాత్రి బొమ్మ సముద్రం సమీపంలో పట్టాలు తప్పిన తిరుచినాపల్లి-రేణిగుంట పాస్ట్ పాసింజరు రైలు డ్రైవరు, ఫైర్‌మన్‌కు ప్రత్యేక బహుమతులను ఇవ్వాలని దక్షిణ రైల్వే పంక్తి నిర్ణయించింది.

ఇంజన్, బోగీ పట్టాలు తప్పడానికి ముందు డ్రైవరు ప్రమాదమని తెలిసి కూడా ధైర్యంతో ఇంజన్‌ను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించడాని రైల్వే ప్రకటనలో పేర్కొన్నారు. గాయాలు తగిలినప్పటికి ఫైర్‌మన్ కలెక్టర్‌కు ప్రమాదవార్తను తెలిపేందుకు వెళ్ళాడని ఆ ప్రకటన తెలియజేసింది.

విజయవాడ ఫోర్మన్ బంగళా రైల్వే కాలనీలో ఆంధ్ర పతాకం

విజయవాడ, ఫిబ్రవరి 8— విజయవాడ ఫోర్మన్ బంగాలా రైల్వే క్వార్టర్స్‌వద్ద నిన్న ఉదయం ప్రత్యేకాంధ్ర సాధనకై యువకులు, యువతులు దీక్షబూనారు.

కాలనీలో ఆంధ్ర పతాకావిష్కరణ జరిగింది.

ఆంధ్ర విప్లవ సేన అధ్యక్షులు, కార్యదర్శి ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరిగింది.



ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని కోరుతూ నెల్లూరులో 150 బస్సులతో ఊరేగింపు

'ఉద్యోగులకు అప్పులివ్వని అన్ని బ్యాంకుల బంద్'

'ఆంధ్రసేన' అధ్యక్షుని ఆదేశం

విజయవాడ, ఫిబ్రవరి 8— 'ఆంధ్ర సేన' అధ్యక్షులు శ్రీ మాదాల జానకిరాం నిన్న ఒక ప్రకటనచేస్తూ ఈ కిందివిధంగా తెలియచేశారు:

"అయిదవ తేదీన విజయవాడలో జరిగిన బహిరంగసభలో ఆంధ్రరాష్ట్ర సాధనకు "ఆంధ్ర సేన" పట్టుసూత్ర కార్యక్రమాన్ని విడుదల చేశాం. ఎన్. జి. ఓ. లకు అప్పులు రూపకంగా సహాయం చేయని బ్యాంకులను మూసివేయించవలసిన దానిలో నిర్దేశించాం.

16 సంవత్సరాలనుంచి రాజకీయ నాయకుల స్వార్థానికి బలయి, అనేక నష్టాలపాలై విదురుస్తున్న ఆంధ్ర ప్రజను మేల్కొలిపి ఈ మహోద్యమ-నిర్మాతలై, త్యాగనిరతులై, పమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లకు సహాయ పడడం అందరి విధి.

ఆ విధిలో భాగంగా ప్రజల సొమ్ము పెట్టుబడిగా, అనంత లాభాలతో వృద్ధిచెందిన బ్యాంకులవారు, ఉద్యమ నిర్మాతలైన ఎన్. జి. ఓ. లకు అప్పు పెట్టడం వారి ధర్మమని భావించాం.

బ్యాంకులు వ్యక్తిగత హామీలమీద నిర్దిష్ట రాబడులు వున్న ఏ వ్యక్తికైనా అప్పుపెట్టవచ్చు.

కాని, ఉద్యమ నిర్మాతలను అణచివేసే, బాధలకు లోనుచేసే, తిరిగి తమ పనులలో చేరేటట్టు చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఆ పరుపయాన్ని ఎన్. జి. ఓ. లకు కల్పించకుండా కొన్ని బ్యాంకులు విరోధిస్తున్నాయి.

అలాంటి బ్యాంకులను ఎట్టి పరిస్థితులలోను ఏవి చేయనివ్వరాదని 'ఆంధ్ర సేన' భావించింది.

'ఆంధ్ర సేన' సభ్యులు తొలిన తక్షణ చర్యలను తీసికొని, ఆ బ్యాంకులను మూసివేయించాలని కోరుతున్నాను."

అరెస్టులకు నిరసన

"రాష్ట్రంలో 'ఆంధ్ర సేన' నాయకులను, కార్యకర్తలను అనేకమంది అరెస్టు చేస్తున్నారు. రాష్ట్ర కార్యవర్గం సలహా సంఘం సభ్యులైన శ్రీ ఎం. జి. కృష్ణారెడ్డిని, ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. వి. రత్నం చౌదరి వి. శ్రీ వి. అనంతరావులను, సంయుక్త కార్యదర్శి శ్రీ కొల్లు అంకబాబును ప్రకాశం జిల్లా అధ్యక్షులు శ్రీవెంకటేశ్వరరావును, నిజామాబాదు ఆంధ్రసేన అధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వరరెడ్డిని, తూర్పు గోదావరికి చెందిన శ్రీ గాది సుధాకర్‌ను, శ్రీ నాళం మనోహరరావులను ఇంకా అనేక మంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

ఈ అరెస్టులవల్ల మా సేన కార్యకర్తలలో విడుదల్సాహం కలిగి, మా కార్యక్రమం నిర్వహణ కుంటువడుతుందని పరిపాలకులు భావిస్తుంటే, అది పొరపాటే కాగలదు.

ఇలా అణచివేత చర్యలను మాపై ప్రభుత్వం పాల్గొస్తుంటే మేము చేతులు ముడుచుకొని కూర్చోమని పరిపాలకులకు హెచ్చరిస్తున్నాను.

మేము అయిదవ తేదీన విజయవాడలో జరిగిన బహిరంగసభలో ప్రకటించిన పట్టుసూత్ర కార్యక్రమాన్ని మా సేన సభ్యులు నిర్విరామ కృషితో, రెట్టించిన ఉత్సాహంతో నిర్దిష్ట ఫలితాల విరూపణలో పాగించగలరని హెచ్చరిక చేస్తున్నాము."

'ఆంధ్రను మరొక బంగ్లాగా మార్చవద్దు'

ప్రధాని వైఖరిపై గుంటూరు విద్యార్థి నాయకుల హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 7— విద్యార్థి నాయకులు శ్రీ వి. విజయ కుమార్, జి. కృష్ణ, నీహెచ్. భాను ప్రసాద్, కళాధర్, ఆర్. పి. కృష్ణమూర్తి, జి. సత్యనారాయణ ఒక సంయుక్త ప్రకటనలో ఇందిరా గాంధి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టుట, ముఖ్యమంత్రిని మార్చుట మొదలగాగల ఎన్నికయిన సభ్యులు పన్నిన పనులు ఆంధ్రులు తీవ్రంగా పోరాడుటకు సిద్ధంగా వున్నారని పట్టుదలతో ఆంధ్రను బంగ్లాదేశ్‌గా మార్చవద్దని హెచ్చరించారు

తమిళనాడులో విద్యుత్ కొరత సమస్యపై శాసనసభలో వాయిదాతీర్మానం సందర్భంగా కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి అనంత నాయకి మాట్లాడుతూ శ్రీ ఒ. పి. రామన్ రాష్ట్రమంత్రా, లేక కేంద్రమంత్రా అన్న సంశయాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ సుబ్బారెడ్డికి విద్యార్థి నాయకుల హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 8— శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఢిల్లీ చర్చలవల్ల తొందరపాటు నిర్ణయం చేయకూడదని. అన్ని పరకులకు కేంద్రం ఒప్పుకొన్న తరువాతనే చర్చలకు వెళ్ళాలని ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘ కార్యాచరణ సంఘ అధ్యక్షులు శ్రీఓ.రామానుజంరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ కె. భీమేశ్వరరావు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇది ఒక్క కాంగ్రెసు పార్టీ సమస్య మాత్రమే కాదన్నారు.

గుంటూరులో నేడే మహిళల ఊరేగింపు

గుంటూరు, ఫిబ్రవరి 8— రాష్ట్రంలో సి. ఆర్. పి. దౌర్జన్యకర్యలకు నిరసనగా తొమ్మిదవ తేదీన గుంటూరుజిల్లా మహిళా ప్రదర్శన జరుగుతుంది.

గుంటూరులో ఈ మహిళల ఊరేగింపు తొమ్మిదవతేదీ సాయంత్రం మూడు గంటలకు గాంధి పార్కు నుంచి ప్రారంభమవుతుంది.

ఊరేగింపు పిదప సాయంత్రం ఆరు గంటలకు గాంధిపార్కులో బహిరంగసభ జరుగుతుంది.

రాజ్యసభ సభ్యులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రభృతులు సభలో ప్రసంగిస్తారు.

జిల్లాలోని మహిళాలోకం మంతా కదలి వచ్చి ఈ ఊరేగింపును, సభను జయప్రదం చేయవలసిందిగా విద్యాసంస్థలు గుంటూరు మహిళామండలి తరపున శ్రీమతులు గద్దె కృష్ణకుమారి, కొల్లు విశాలమ్మ, గారపాటి లక్ష్మీదేవి, నిహెచ్. సుజాతకుమారి విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. వి. ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

వై ముఖ్యం తెలిపారు. శ్రీ సుబ్బారెడ్డి 1953 లో ఉమ్మడి మద్రాసురాష్ట్రంనుంచి ఆంధ్రను విడగొట్టినప్పుడు, అట్టి బ్యాలెట్ ఏమీ తీసుకోలేదని అయిన గుర్తుచేశారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సమస్యపై పైలిసైట్ జరపడానికిగాని లేదా కొత్తగా ఎన్నికలు నిర్వహించడానికిగాని తాను సిద్ధమేనని అయన పేర్కొన్నారు.

తాము "పూర్తిగా కాంగ్రెసువాదులమే నని ప్రత్యేక రాష్ట్ర సమస్యపై పార్టీ నుంచి బయటకు వచ్చామని, కాగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత తిరిగి కాంగ్రెసులోనే చేరుతామని అయిన అన్నారు.

లక్ష్యం ఇతర పార్టీలది కూడా ఒకటే అయినందున సమన్వయం కోసమని కార్యాచరణ సంఘాల సంయుక్త సమితి ఏర్పడినదని మరొక ప్రశ్నకు ఆయన జవాబుగా చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని స్వార్థపర వర్గాలు నడుపుతున్నారన్న ఆరోపణను ఆయన ఖండించారు.

శనివారంనాడు రిలే నిరాహారదీక్షలలో ఎవరూ కూడా, ప్రభుత్వం స్వాధీనంలోను, కమ్యూనిస్టుల స్వాధీనంలోను వున్న బూటా గాన్ని గుర్తించలేరని అయిన అన్నారు.

తుంగభద్రనుంచి ఆంధ్రకు అదనపు జలాల విడుదల

శ్రీ వీరేంద్ర పాటిల్ విమర్శ

బళ్ళారి, ఫిబ్రవరి 8— తుంగభద్ర ప్రాజెక్టు అధికారులు జనవరి 30వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా 525 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు "దాచ్చతిగల కొంత మంది" తన దృష్టికి తీసుకొని వచ్చినట్టు మైసూరు సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరేంద్ర పాటిల్ విన్న ఇక్కడ చెప్పారు.

మైసూర్ ప్రభుత్వం అనుమతి లేకుండా తుంగభద్ర బోర్డు అధికారులు ఈ నీటిని విడుదల చేస్తున్నారని. దీనిపలితంగా ప్రాజెక్టు ప్రాంతంలో వేసవి పంటలకు నీరు లభ్యం కావడం లేదని శ్రీ పాటిల్ ఆరోపించారు.

కాంగ్రెసు పార్టి తీవ్రంగా విమర్శిస్తూ దేశంలో దారిద్ర్యం, నిరుద్యోగం, అవినీతి నానాటికి పెరుగుతున్నదని, అయితే, కేవలం వినాదాలతో ప్రజలను మభ్యపరచడానికి అధికార పక్షం ప్రయత్నిస్తున్నదని అయిన ఆరోపించారు.

కేంద్ర మంత్రివర్గం విస్తరణ ప్రజలపై అనవసరపు భారమని అయిన వర్ణించారు.

"సమైక్యతా వాదుల వాస్తవ విరుద్ధ ప్రకటనలు"

తెలంగాణా కాంగ్రెసు ఫోరం ప్రతినిధి విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 8— తమనియోజక వర్గాలను సందర్శించకుండా ప్రస్తుతం ఢిల్లీలోవున్న సమైక్యతావాదులమని చెప్పుకొనేవారు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుతంవున్న వాస్తవాలను వక్రీకరిస్తున్నారని ప్రత్యేక తెలంగాణాను కోరుతున్న కాంగ్రెసుఫోరం ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

తమకే గనుక పూర్తి విశ్వాసంవుంటే, ప్రజలను ఒప్పించడానికి తమతమ ప్రాంతాలలో పర్యటించారి, సురక్షిత ప్రాంతాలలో కూర్చుని పూర్తిగా తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రచారం కొనసాగిస్తే తమకు కేంద్రం రక్షణ వుంటుందని వారు భావిస్తున్నారని ఆ ప్రతినిధి అన్నారు.

హైదరాబాద్‌లో సాధారణ పరిస్థితి

మద్రాసులో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 8— హైదరాబాద్‌లో కొన్ని ప్రభుత్వ ఆఫీసులు పనిచేయకపోయినప్పటికి పరిస్థితి సాధారణంగానే వున్నదని నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

విమానాశ్రయంలో అయిన పత్రికల వారితో మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టులు కొనసాగుతున్నాయని అన్నారు.

హైదరాబాద్ నుంచి ఢిల్లీ వైపు వెళ్ళే రైళ్ళు సర్వీసులు సాధారణంగానే వున్నాయని కూడా శ్రీ రెడ్డి చెప్పారు.

"కాల్పుల విరమణ జరగలేదు"

దక్షిణ వియత్నాం అధ్యక్షుని ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 8— దక్షిణ వియత్నాంలో శాంతి ఒప్పందం అమలులోకి వచ్చి 12 రోజులైనప్పటికి, "ఇప్పటివరకు కాల్పుల విరమణ జరగలేద"ని దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ ఎన్. గుయెన్ వాన్ థియూ నేడు ప్రకటించారు.

ప్రస్తుత పోరాటం కొనసాగినంత కాలం, అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌తోసహా ఎవరూ కూడా, ప్రభుత్వం స్వాధీనంలోను, కమ్యూనిస్టుల స్వాధీనంలోను వున్న భూభాగాన్ని గుర్తించలేరని అయిన అన్నారు.

విజయవాడ పట్టణంలో ప్రత్యేకాంధ్రకై ఊరేగింపులు

డాక్టర్ల ఉచిత వైద్యశాల గణనీయ కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 8— పట్టణంలోని 72 నాటక, నృత్య సంఘాలకు చెందిన కళాకారులు సమాదు చెయ్యబడింది నేటిఉదయం ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకై ఊరేగింపు జరిపారు.

ఈ ఊరేగింపులో నటులు, నటీమణులు, నృత్య, సంగీత కళాకారులు కూడా పాల్గొన్నారు.

ఊరేగింపు ప్రప్రథమంగా గాంధినగరం 'వినాయక సెంటర్' నుంచి బయలుదేరి, బీ పేంట్ రోడ్డు, ఏలూరు రోడ్డు, బందరురోడ్డు మీదుగా పాతబస్తీ చేరుకొని తిరిగి గాంధి నగరం చేరుకున్నది.

వత్వరమే ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కావాలని, సి. ఆర్. పి. పి. నైన్యాలను వెనువెంటనే వంపివేయాలని, కాల్పులపై న్యాయవిచారణ జరపాలని వినాదాలు చేస్తూ ఊరేగింపు పరిపాడు.

కె.బి.ఎన్. కళాశాల

నేటి ఉదయం కె.బి.ఎన్. కళాశాలవద్ద నుంచి కె.బి.ఎన్. కళాశాల విద్యార్థులు, పూర్వవిద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం ఊరేగింపు జరిపారు.

ఊరేగింపులో వేలాది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ సుందరం కూడా పాల్గొన్నారు.

వి.ఆర్.పి. అత్యాచారాలను ఖండిస్తూ, మృతవీరులకు జోహారు లర్పిస్తూ వినాదాలు చేశారు. కాల్పులలో మృతిచెందినవారికి సానుభూతిని తెలుపుతూ వినాదాలు చేశారు, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమే ఉద్యమధ్యేయమని ఎలుగెత్తి చాటారు.

ఊరేగింపు పాతబస్తీ, గాంధినగర్, గవర్నర్‌పేట మీదుగా వెళ్ళింది.

ఊరేగింపులో విద్యార్థినులు కూడా వున్నారు.

విజయవాడ కాలిటీరీ సామానులు, యాస్ బెస్టాస్ షీట్ వర్కరులు నేడు ఊరేగింపు జరిపారు. ఊరేగింపు పాతబస్తీనుంచిగాంధి నగర్, గవర్నర్‌పేట మీదుగా వెళ్లింది. ప్రత్యేక రాష్ట్రం కావాలని వినాదాలు చేశారు.

విజయవాడలోని ఇత్తడి వర్తకులు, స్టెయిన్‌లెస్ స్టీలు వర్తకుల సంఘం నేటి ఉదయం పాతబస్తీనుంచి ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం ఊరేగింపు జేపతీశారు.

ఊరేగింపు పాతబస్తీనుంచి గాంధినగరం, గవర్నర్‌పేట మీదుగా వెళ్ళింది. ఊరేగింపులో ఆంధ్రప్రజాబాహిని కూడాపాల్గొంది.

జై ఆంధ్ర పతాకావిష్కరణ

గవర్నర్‌పేట బకింగ్‌హాం పోస్టాఫీసు వెంటరులో పీపుల్సు కల్చరల్ సొసైటి అధ్వర్యాన చాంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులు శ్రీ వచ్చివులుసు వెంకట సుబ్బారావు జైఆంధ్ర జెండాను ఆవిష్కరించారు.

అక్కడ జరిగిన సమావేశానికి లాయరు శ్రీ కానూరు శంకరరావు అధ్యక్షత వహించారు.

డాక్టర్ కొమ్మూరి సాంబశివరావు, డాక్టర్ కొమ్మూరి వేణుగోపాలరావు, శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు, శ్రీమతి బొడ్డపాటి సుబ్బమ్మ ప్రభృతులు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర అవశ్యకతను వివరించారు.

తొలుత గొట్టుముక్కలు స్వాగతం చెప్పారు. శ్రీ వి సూర్యనారాయణరెడ్డి బాల బాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు.

రోటరీక్లబ్ 5 వేల రూపాయల విలువైన మందులు విరాళం

స్థానిక ప్రభుత్వ డాక్టర్లు, ప్రయివేటు డాక్టర్లు ఇటీవలినుంచి బెజవాడ మెడికల్ హాలుగా నిర్వహిస్తున్న ఉచిత వైద్యశాలకు ఇంతవరకు అయిదు వేల రూపాయలు విలువైన ఎన్నికైన మందులను ఉచితంగా అందచేసినట్టు రోటరీక్లబ్బు అధ్యక్షులు శ్రీ కె.వి. గోపాలరావు తెలియజేశారు. అవసరాన్నిబట్టి మరింతగా మందులు పరవరా చేయగలమని హామీ ఇచ్చారు.

పట్టణంలోని మెడికల్ షాపు యజమానులు కూడా ఖరీదైన మందులు ఉచితంగా ఇస్తున్నట్టు ఉచిత వైద్యశాల ఇన్‌చార్జి డాక్టర్ సత్యనారాయణ తెలియచేశారు.

ఉచిత వైద్యశాల రోగుల సంఖ్య దిన దినాభివృద్ధి చెందుతున్నది. రోగుల సంఖ్య ఒకేసం 700 నుంచి వెయ్యిమంది వరకు పెరిగినట్టు అయిన తెలియచేశారు.

డాక్టర్లు సమ్మెచేస్తున్నా తమ వృత్తి ధర్మాన్ని విడనాడినందుకు, శ్రద్ధాభక్తులతో రోగులను చూస్తున్నందుకు ఎలుపు దు లొమిందారు.

అరెస్టులకు విజయవాడ ముస్లిం నాయకుని ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 8— విజయవాడ న్యాయవాదులు శ్రీ టి. ఎస్. రామారావు, శ్రీ అవధాని, కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ విజయవాడ యంగ్ ముస్లింల సంఘం కార్యదర్శి డాక్టర్ జాన్ ఒక ప్రకటన చేశారు.

ప్రసిద్ధి స్వాతంత్ర్యయోధుడు శ్రీ ఎం. పి. చెంచల్ ఫిబ్రవరి ఏడవ తేదీన మరణించినట్టు హుబ్లీ వార్త.

తాడేపల్లిగూడెంలో విద్యార్థి నాయకుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 8— నిన్న రాత్రి విద్యార్థి నాయకులు శ్రీ అర్. ఎ. దాల్, ఎస్. నాగేంద్రరావు, కె. రామమోహనరావు, పి. జానకిరామ్‌లను పంగళగిరిలో అరెస్టుచేశారు.

ముందు జాగ్రత్తకోసం వారిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

డివిజనల్ మేజిస్ట్రేట్ వారిని జామీనుపై విడుదలచేసి కేసును 12వ తేదీకి వాయిదా వేశారు.

(1 వ పేజీ తరువాయి)

ఉద్యోగులను మెరాల్ చేయాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

12 నుంచి విరవధిక పారిశ్రామిక బంద్‌కు జై ఆంధ్ర ఫ్రేడ్ యూనియన్ కౌన్సిల్ చేసిన విజ్ఞప్తిని గురించి ప్రస్తావిస్తూ, ఇందుకు పారిశ్రామికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సి.ఆర్.పి. అత్యాచారాలను, విచక్షణారహితంగా కాల్పులను అయిన ఖండించారు.

శ్రీ లచ్చన్న హెచ్చరిక

ప్రజల కోర్కెలను నిర్లక్ష్యంచేస్తూ పాలకులు తీవ్రపరిణామాలను ఎదుర్కొనవలసి వుంటుందని శ్రీ గొతు లచ్చన్న హెచ్చరించాడు. పోలీసులు కూడా ఉద్యమంలో చేరాలని అయిన కోరారు.

పాశికంగా జరుగుతున్న అరెస్టులను, విడుదలలను శ్రీ లచ్చన్న విమర్శించాడు.

ప్రధాని బాధ్యతారహితమైన ప్రకటనలు చేయడానికి బదులు ఆంధ్రలో పర్యటించడం మంచిదని అయిన అన్నారు.

ఈ ఉద్యమంవల్ల శ్రీ పి. వి. జి. రాజు వైఖరిని వివరిస్తూ, శ్రీ రాజు ప్రజల కోర్కెలను గౌరవిస్తున్నారని శ్రీలచ్చన్న అన్నారు.

ఉన్న ముఖ్యమంత్రి పదవిని అయిన తిరస్కరించారని, రేపరెండం జరపాలని సూచించారని దానితో అయిన ఉద్యమాన్ని బలపరుస్తున్నట్టు స్పష్టమౌతున్నదని అయిన పేర్కొన్నారు అయిన తర్వాత ప్రజలలో చోటుచేసుకున్న అశాంతాన్ని శ్రీలచ్చన్న వెలిబుచ్చారు.

ఈ ప్రాంతంలో ఉద్యమానికి శ్రీ ఆనంద గజపతిరాజు నాయకత్వం వహిస్తున్నందుకు ఆయనను శ్రీ లచ్చన్న అభినందించారు.

విజయనగరంజిల్లా ఏర్పాటును నిరసిస్తూ సేసి, ఒంగోలు జిల్లాను ఏర్పాటు చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిని అయిన విమర్శించారు.

అందోళనను శాంతియుతంగా కొనసాగించవలసిందిగా శ్రీ అశోక్ గజపతి విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు శ్రీ డి. వై. పంపత్ కుమార్, ఇతరులను అరెస్టు చేయడాన్ని శ్రీ ఎ. ప్రకాశరావు ఖండించారు.

మంగళగిరిలో విద్యార్థి నాయకుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, ఫిబ్రవరి 8— నిన్న రాత్రి విద్యార్థి నాయకులు శ్రీ అర్. ఎ. దాల్, ఎస్. నాగేంద్రరావు, కె. రామమోహనరావు, పి. జానకిరామ్‌లను మంగళగిరిలో అరెస్టుచేశారు.

ముందు జాగ్రత్తకోసం వారిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

డివిజనల్ మేజిస్ట్రేట్ వారిని జామీనుపై విడుదలచేసి కేసును 12వ తేదీకి వాయిదా వేశారు.

(1 వ పేజీ తరువాయి)

ఉద్యోగులను మెరాల్ చేయాలని అయిన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

12 నుంచి విరవధిక పారిశ్రామిక బంద్‌కు జై ఆంధ్ర ఫ్రేడ్ యూనియన్ కౌన్సిల్ చేసిన విజ్ఞప్తిని గురించి ప్రస్తావిస్తూ, ఇందుకు పారిశ్రామికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సి.ఆర్.పి. అత్యాచారాలను, విచక్షణారహితంగా కాల్పులను అయిన ఖండించారు.

శ్రీ లచ్చన్న హెచ్చరిక

ప్రజల కోర్కెలను నిర్లక్ష్యంచేస్తూ పాలకులు తీవ్రపరిణామాలను ఎదుర్కొనవలసి వుంటుందని శ్రీ గొతు లచ్చన్న హెచ్చరించాడు. పోలీసులు

10 న మొత్తం ఆంధ్ర ప్రాంతంలో సామూహిక నిరాహారదీక్షలు

అయితే ఆ రోజున "బంద్" కార్యక్రమం ఉండబోదని శ్రీచనుమోలు ప్రభృతుల ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 7— ఆంధ్ర కాంగ్రెసు కార్యనిర్వాహక కమిటి కార్యదర్శి శ్రీ చనుమోలు వెంకటరావు ఎం.ఎల్.ఎ. కృష్ణాజిల్లా కాంగ్రెసు యూత్ కమిటి కార్యదర్శి శ్రీ కంపాల సూర్యప్రకాశ్ రావు. ఎం. ఎల్. సి. విజయవాడ టౌన్ కాంగ్రెసు యూత్ కమిటి ప్రెసిడెంటు శ్రీ పందూసాహెబ్ ఆంధ్ర ప్రజలకు ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు.

సామూహిక నిరాహార దీక్షలు

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడుటకు కేంద్ర ప్రభుత్వం యితరులకు తగిన చర్యలు గైకొననందుకు నిరసనగా ఈ నెల 10వ తేదీ నిరాహార దీక్షలు జరుపవలసిందిగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర లక్ష్యసాధన కమిటీవారు యిచ్చిన ఆదేశాన్ని పురస్కరించుకొని, జిల్లాలలోగల పట్టణాలలోను, ప్రతి గ్రామంలోను సామూహిక నిరాహారదీక్ష జరిపించవలసిందిగా ఉద్యమ కార్యకర్తలందరకు విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజలలో అన్ని వర్గాలవారు యీ నిరాహారదీక్షలలో పాల్గొని, ప్రత్యేక రాష్ట్ర నాదానికు ముక్తకంఠంతో వెల్లడించవలసిందిగా కోరుతున్నాం. నిరాహారదీక్షలలో పాల్గొనువారందరు వీలయినంతమేరకు ఆయా గ్రామాలలో కూడని ప్రాంతాలలో ఒకచోట కూర్చొనవలసిందిగాను. అవకాశం ఉన్నచోట్ల ప్రోటో లు, తీయించి, ఒక కాపీని ప్రధాన మంత్రిజికి పంపవలసిందిగాను కోరుచున్నాం. అహింసా పద్ధతులలో ఆంధ్ర ప్రజలు తమ న్యాయమైన కోర్కెను తెలుపుతున్నట్టు ఈ విధానం ప్రపంచ విదర్శనగా ఉండగలదని మేము నమ్ముతున్నాం. నిరాహారదీక్షలో పాల్గొన్నవారి సంఖ్య గ్రామాల వివరాలు, పత్రికలకు పంపుతూ విజయవాడ జిల్లా పరిషత్ గెస్టుహౌసుకు ఒక కాపీ పంపగోరుచున్నాం. వీలయినచో ఒక ఫొటో కాపీనికూడా జతపరచి పంపగోరుచున్నాం.

"బంద్" లేదు

10 వ తేదీన బంద్ నిర్వహింపబడుతుందనే ఒక అపోహ ఉన్నట్లు తెలుస్తున్నది. గావి, ఆ రోజున నిరాహారదీక్షలు తప్ప "బంద్" కార్యక్రమంలేదని ప్రజలు గమనింపగోరుచున్నాం.

విజయవాడలో రెండు బాంబు ప్రేలుళ్లు

విజయవాడ, ఫిబ్రవరి 7—నేటి రాత్రి సుమారు 8-30 గంటలకు ఇక్కడి లబ్బీ పేటలో రెండు బాంబు ప్రేలుళ్ళు సంభవించాయి.

ఇవి ఒక టెలిఫోన్ స్తంభంవద్ద సంభవించాయి. స్తంభం పమీపాన పెట్టిన నాటు బాంబులవల్ల ఈ ప్రేలుళ్ళు సంభవించినట్లు అనుకుంటున్నారు.

వెంట వెంటనే బాంబులు ప్రేలాయి. సంఘటన జరిగిన ప్రాంతాన్ని పోగ్రమ్మి వేసింది.

ప్రేలుడు సంభవించిన కొలది నిమిషాలలో టెలిఫోన్ స్తంభం పునాది కదిలిపోయి ప్రక్కకు వాలిపోయి తీగల ఆధారంగా నిలబడి వుంది.

తరువాత సుమారు గంటసేపటికి పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతానికి వచ్చి బాంబు శకలాలను ఏరి పరిశోధించేందుకు తీసుకు వెళ్ళారు.

"10 న నిరాహార దీక్షలలో పాల్గొనాలి"

టీచరకు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు విజ్ఞప్తి

ఇందిరు, ఫిబ్రవరి 7— ఫదవ తేదీన జరిగే సామూహిక నిరాహార దీక్షలలో పాల్గొనాలని ఆంధ్ర ప్రాంతంలోని ఉపాధ్యాయులకు కానమంచిలి సభ్యుడు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన చేశారు.

ఆంధ్ర ప్రజల కోర్కెపట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబించిన వైఖరికి నిరసన మాత్రంగా 10 వ తేదీన సామూహిక నిరాహార దీక్షలు కొనసాగించాలని సంయుక్త కార్యాచరణ సమితి చేసిన విజ్ఞప్తిని గమనించాలని ఆంధ్ర ప్రాంతంలో వి ఉజ 50 వేల మంది ఉపాధ్యాయులను కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.

12 వ తేదీన విద్యా సంస్థలను తెరిచి నప్పటికి ఎవికి హాజరుకాదాని ఉపాధ్యాయులకు శ్రీ కోటేశ్వరరావు విజ్ఞప్తిచేశారు. ఇంతవరకు సమ్మెలో పాల్గొనని ఉపాధ్యాయులు 13 వ తేదీనుండి సమ్మె చేయాలని వారిని కోరారు.

13వ తేదీనుంచి నిరవధిక సమ్మెలోపాల్గొనాలని, ఊరేగింపులు, పికెటింగ్‌లు, ఫెరాడ్‌లు మొదలైన కార్యక్రమాలను నిర్వహించాలని శ్రీ కోటేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచించారు.

ఆంధ్ర యువసేన కార్యవర్గం

గుంటూరు, ఫిబ్రవరి 7— ఆంధ్ర యువసేన కార్యవర్గము ఈ క్రిందివారితో ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినది. అధ్యక్షుడు: శ్రీ మాదాల విద్యాసాగర్. ఉపాధ్యక్షులు: శ్రీ నాదెండ్ల భండారి శేఖరరావు, తాళ్ళూరి హనుమంతరావు చిగురుపాటి సురేంద్రనాథ్, శివారెడ్డి (నందూరు), తుమ్మల ప్రహ్లాదరావు

ప్రధాన కార్యదర్శి: శ్రీ సోమేపల్లి మోహనరావు, సహాయ కార్యదర్శులు: అలపర్తి రమేష్‌బాబు, కొండా నాగిరెడ్డి, వలూరి సాంబశివరావు, నాగేశ్వరరావు (వెంకటకృష్ణాపురము), కోళాదికారి కొంగర మనోహర్, అగ్గినైజస్ చిగురుపాటి శంకరరావు.

మహిళా విభాగం

ఆంధ్ర యువసేన మహిళా విభాగ కార్యవర్గం అధ్యక్షురాలు: నాళ్ళ హనుమాయమ్మ ఉపాధ్యక్షురాండ్రు: కుమారి ధ్రువరాంధ తక్కిళ్ళపాడు తాళ్ళూరి సామ్రాజ్యం గోగినేని అరుణ (తాడికొండ), ప్రధాన కార్యదర్శి: సి.హెచ్. లలి కుమారి (దుగ్గిరాల) సహాయ కార్యదర్శులు: దబ్బిరి. రామలక్ష్మి (తాడికొండ) వాడుగు సూర్యకుమారి పిఠలమ్మ (మాజీ కౌన్సిలర్ గుంటూరు) కోశాధికారి: సి. విజయలక్ష్మి.

అరెస్టులకు నిరసన

విజయవాడ ఫిబ్రవరి 8—ఆంధ్రప్రజా వాహిని కిన్నీరుకు శ్రీ చిన్నారావు పిన్న ఒక ప్రకటనచేస్తూ. నాయకుల అరెస్టులవల్ల ఆంధ్రోద్యమం ఆగదని, నాయకుల అరెస్టుద్వారా ఉద్యమం అణగిపోతుందను కోవడం కేవలం భ్రమయని, ఉద్యమం ప్రజలలోనే వున్నదని నిజమైత్వం గుర్తించడం అవసరమని, ఒక్కొక్క నాయకునికి అరెస్టు చేసినప్పుడల్లా ఇంటికొక నాయకుడు తయారవుతూనే ప్రజాస్వామ్యం తెలుసుకోవడం మంచిదని హెచ్చరించారు.

రౌండ్ టేబుల్ సమావేశం

శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 7— విభజనను కోరుతున్న అన్ని ప్రతిపక్షాల నాయకులతో సహా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రి ఏర్పాటు సమస్యను గురించి చర్చించడానికి ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ బి.వి. సుబ్బారెడ్డి నేడిక్కడ కోరారు.

శ్రీ రెడ్డి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, విభజన మినహా మరేదీ ఆంధ్రప్రజలను సంతృప్తిపరచలేదని ఆయన ప్రకటించారు. ప్రత్యామ్నాయ పద్ధతిని గురించి ప్రజలను ఒప్పించే స్థితిలో ప్రజలుకూడా లేరని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రాంతంలోకి 60 వేలమంది సైనికులను పంపించడం పట్ల శ్రీ సుబ్బారెడ్డి విచారం వ్యక్తం చేశారు.

హింసాయుత విప్లవం గురించి తాను ఇటీవల చెప్పినట్టు వచ్చిన వార్తలను ఖండించి, విప్లవాన్ని గురించి మాత్రమే తాను చెప్పానని, కాని, దురదృష్టవశాత్తు, దౌర్జన్య సంఘటనలు జరగనిదే కేంద్ర ప్రభుత్వం ప్రజల న్యాయమైన కోర్కెను అంగీకరించదని ఆయన అన్నారు.

ప్రత్యేక రాష్ట్ర సాధనకు పద్నాలుగు అంశాల కార్యక్రమాన్ని సంయుక్త కార్యాచరణ సమితి ప్రకటించింది. అవసరాన్ని బట్టి ఆ కార్యక్రమాన్ని అప్పుడప్పుడు సమీక్షించి, అమలు జరపడం జరుగుతుందని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

గుడివాడ — నూజెళ్ళ పేషన్లమధ్య బ్రిడ్జికి నిధి

ఆంధ్రోద్యమకారులచే

హైదరాబాద్, ఫిబ్రవరి 7—ప్రత్యేక ఆంధ్రోద్యమ కారులు నేడు గుడివాడ-నూజెళ్ళ స్టేషన్‌ల మధ్య ఒక బ్రిడ్జికి నిధి పెట్టినట్టు ఇక్కడి దక్షిణ మధ్య రైల్వే అధికారులకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

కర్నూలులో నాయకుల రహస్య చర్చలు

ఢిల్లీ చర్చలలో ఎవరెవరు పాల్గొనగలరో ఇదమిత్థంగా తేలని పరిస్థితి

కర్నూలు, ఫిబ్రవరి 7 — ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన ప్రతిష్టంభన గురించి చర్చలు జరిపేందుకు ఢిల్లీనుంచి వచ్చిన ఆహ్వానం గురించి నేడిక్కడ ప్రత్యేక కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు సమావేశమైనారు. చర్చలు యింకా పూర్తికాలేదు

దౌర్జన్య చర్యలను ఖండిస్తూ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటించినందుకు ఇక్కడి అధికార వర్గాలు హర్షం వెల్లడించాయి.

ప్రత్యేక రాష్ట్రవాద నాయకులు ఈ సాయంత్రం ఇక్కడి రహస్యంగా సమావేశం జరుపుకున్నారు.

శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, లబ్బన్న, జూపూడి యజ్ఞనారాయణ వంటి ఇతర ప్రత్యేక రాష్ట్రవాద ప్రతిపక్ష నాయకులు లేకుండానే చర్చలకై శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇతర మాజీ మంత్రులు మాత్రమే ఢిల్లీ వెళ్లాలా లేదా అన్న విషయమై వీరు చర్చించినట్టు తెలుస్తున్నది.

అయితే శ్రీ లబ్బన్నతో సమాలోచించిన తరువాత మాత్రమే ఢిల్లీకి శ్రీ సుబ్బారెడ్డి, ఇరువురు వెళ్ళాలా లేదా అన్న విషయాన్ని తుది నిర్ణయం తీసుకొనబడగలదని తెలుస్తున్నది.

ప్రతిపక్ష నాయకులతో కూడా కలిసి ఇటీవలనే సంయుక్త కార్యాచరణ సంఘం ఏర్పడిన దృష్ట్యా ఢిల్లీ ఆహ్వానాన్ని అమోదించే సమస్యపై మాజీ మంత్రులు స్వతంత్రంగా ఒక నిర్ణయం తీసుకోకపోవచ్చునని తెలుస్తున్నది.

ఆరుగంటలసేపు చర్చలు

కాంగ్రెసు అధిష్ఠానవర్గం చర్చలకు రావలసిందిగా పంపిన ఆహ్వానాన్ని అమోదించడమా లేదా అన్న సమస్యపై నాయకులు ఆరుగంటలసేపు రాత్రి ప్రొద్దు పోయేవరకు రహస్యంగా చర్చలుజరిపిన ఒక నిర్ణయానికి రాలేక పోయారని. అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చినదని ఎం. ఎస్. బి. విలేకరి బ్రాస్తున్నారు.

సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు బసిరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, మూర్తిరాజు, పల్లా సుబ్బారాయుడు, గోపాల నాయుడు (మాజీ మంత్రులు), ప్రొఫెసర్ రంగా వున్నారు.

కేంద్ర నాయకులతో రాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు ఫ్రంట్ భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సోషలిస్టు ఫ్రంట్ ప్రతినిధివర్గం రాష్ట్ర రాజకీయ పరిణామాల గురించి కేంద్ర నాయకులతో చర్చలు జరిపింది.

ప్రతినిధివర్గం తరపున శ్రీ జాన్నారరావు ఒక ప్రకటన చేస్తూ, రాష్ట్ర పరిస్థితి గురించి నాయకులకు వివరించామని, అందోళనోద్యమాన్ని విలుపు చేసి, సమస్య పరిష్కారానికి తీసుకోదగు వివిధ చర్యల గురించి వారితో చర్చించామని తెలిపారు.

వారు రాష్ట్రపతి శ్రీ గిరి, హోం మంత్రి శ్రీ దీక్షిత్, కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ శర్మలతో చర్చలు జరిపారు.

ప్రధాని ప్రకటన పట్ల శ్రీ అంజయ్య హర్షం

చర్చలకు కేంద్రం సంసిద్ధత వెల్లడిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటనవల్ల రాష్ట్ర మాజీ కార్మికశాఖ మంత్రి శ్రీ అంజయ్య నేడు ఢిల్లీలో హర్షం ప్రకటించారు.

ఆంధ్ర, తెలంగాణా నాయకులు సమావేశం కావాలని. చర్చల పర్యవసానం తేలేలోగా, ప్రజలు. ఉద్యోగులు హింసాచర్యలకు దిగవలదని శ్రీ అంజయ్య విజ్ఞప్తి చేశారు.

పటమటలో కాగడాలఊరేగింపు

పటమట, ఫిబ్రవరి 8—పటమట వేకాజీ విద్యార్థి. యువజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఏడవ తేదీ రాత్రి 8 గంటలకు నిరాహార దీక్ష శిబిరం నుంచి స్థానికవిద్యార్థి, విద్యార్థినులు, మహిళలు సుమారు 300 మందితో, "జై ఆంధ్ర" "సాధిస్తాం—ప్రత్యేక ఆంధ్ర" అన్న నినాదాలతో కాగడాల ఊరేగింపు బయలుదేరి రింగ్‌రోడ్ సెంటర్‌వరకు వచ్చి, తిరుగుప్రయాణమై పటమట చేరింది.



విజయవాడలో సినీ, ప్రెస్, కమర్షియల్ అడ్వర్‌టైజర్స్ ప్రత్యేక రాష్ట్రం కోరుతూ జరిపిన ఊరేగింపు

ప్రత్యేక రాష్ట్ర ఆందోళన వ్యతిరేక ఉద్యమం

త్వరలో ప్రారంభించనున్నట్టు ప్రదేశ్ కాంగ్రెసు సోషలిస్టు ఫోరం నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— ఆంధ్ర ప్రదేశ్‌లో ఇటీవల ఏర్పడిన కాంగ్రెసు సోషలిస్టుఫోరం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమం రాష్ట్రంలో త్వరలో ప్రారంభిస్తుందని ఫోరమ్ సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ టి. వెంకట్రామయ్య నేడు చెప్పారు.

తాను ప్రస్తుతం ఇక్కడి వున్న ఇతర ఫోరమ్ సెక్రటేరియట్ సభ్యులు కాంగ్రెసు అధ్యక్షులితో సహా కేంద్ర నాయకులతోను, హోమ్ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షితులోను, దేశీయ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్‌తోను ఆంధ్ర ప్రాంతంలోని పరిస్థితిని గురించి చర్చలు జరిపామని ఆయన చెప్పారు.

వారు రాష్ట్రపతి శ్రీ గిరిని కూడా కలుసుకొని, ఉద్యమాన్ని అణచడానికి, సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలనుగురించి చర్చించారు.

శ్రీ వెంకట్రామయ్య విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చేరిన కాంగ్రెసు వాదులను పార్టీనుంచి బహిష్కరించాలని కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని కోరినట్టు చెప్పారు. రాష్ట్రంలో అడ్‌హాక్ కాంగ్రెసు కమిటీని ఏర్పాటు చేయమని కోరినట్టు కూడా ఆయన తెలియజేశారు.

"పతిడివల్లనే రాష్ట్ర విభజన కోరాను"

తన ప్రకటనపై శ్రీ పాగా పుల్లారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— విద్యార్థుల పతిడివల్ల, సంతృప్తి రక్షణలేని పరిస్థితులలో రాష్ట్ర విభజన జరగాలని ప్రకటన చేయవలసి వచ్చినట్టు గద్వాల కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ పాగా పుల్లారెడ్డి విన్న ప్రకటించారు.

ఫిబ్రవరి నాల్గవ తేదీ మధ్యాహ్నం మహబూబ్‌నగరం బస్సు స్టాండులో 50 మంది. అదేరోజు సాయంత్రం నారాయణపేట బస్సు స్టాండువద్ద 350 మంది కాలేజి విద్యార్థులు చుట్టుముట్టి రాష్ట్ర విభజనకు అంగీకరించవలసిందిగా పతిడి తెచ్చినట్టు, సరైన రక్షణలేదని గ్రహించి వారు కొరిన విధంగా ప్రకటన చేయవలసివచ్చిందని శ్రీ పుల్లారెడ్డి వివరించారు.

ప్రజాస్వామ్యంలో పతిడి ద్వారా ఒక వ్యక్తి అభిప్రాయాన్ని మార్చలేమని ఆయన అన్నారు.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 — నిన్న నుంచి తిరిగి ప్రకటించేవరకు రెండు వైపులనుంచి గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను రద్దుచేసినట్టు దక్షిణ మధ్యరైల్వే అధికారులు ప్రకటించారు.

సికింద్రాబాద్—విజయవాడ ప్యాసింజర్ రైళ్లు మదిర-సికిందరాబాద్‌ల మధ్యనే నడుస్తాయి.

తిరువి — రేణిగుంట ప్యాసింజర్ రైలు చిత్తూరుజిల్లాలో కట్పాడి — రామాపురం స్టేషన్‌ల నడుమ పట్టాలు తప్పడంవల్ల కాట్పాడి—బెంగళూరు ప్యాసింజర్లను గుంతకల్లు-బెంగళూరు మధ్య తిరిగి ప్రకటించే వరకు రద్దుచేశారు సెం. 243, 244 గుంతకల్—బెంగుళూరు ప్యాసింజర్లనుకూడా తిరిగి ప్రకటించేవరకు రద్దు చేశారు.

ఆంధ్ర ప్రాంతంలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం

ప్రత్యేక రాష్ట్రోద్యమం ఫలితంగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమం ఫలితంగా రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నట్టు నేడు ఇక్కడి రైల్వే బోర్డుకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఉద్యమకారులు పెద్దు రైల్వే స్టేషన్లను బలవంతంగా మూసివేయిస్తున్నట్టు ఇక్కడికి అందిన సమాచారంలో తెలుపబడినది

ప్యాసింజర్ రైళ్ళను రాత్రి సమయాలలో ఆంధ్ర ప్రాంతంలో నడపడానికి అనుమతి ఇవ్వడంలేదని. నేటి సాయంత్రం మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు చేరవలసిన దాదర్-మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలును ఈ రాత్రికి కడపలో నిలిపివేస్తారని. అదేరేపు ఉదయం కడప నుంచి బయలుదేరి మధ్యాహ్నానికి మద్రాసు చేరుతుందని దక్షిణ రైల్వే అధికారులు నేడు ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న మూర్ఖ ఆందోళనదృష్ట్యా దక్షిణ రైల్వే మద్రాసు-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లతో సహా పెద్దు రైళ్ళను (తిరిగి తెలియచేసే వరకు) రద్దు చేసినట్టు వారు పేర్కొన్నారు.

గూడూరు - రేణిగుంట-పాకాల, దర్శి వరం, బెంగుళూరు - గుంటకల్లు ప్యాసింజర్ రైళ్ళను కూడా రద్దు చేసినట్టు దక్షిణ రైల్వే అధికారులు తెలిపారు.

మద్రాసు - తిరుపతి తూర్పు మద్రాసు-రాయచూరు ప్యాసింజరు రైళ్ళు మద్రాసు - ఆర్కొణంమధ్య మాత్రం ఎడుస్తాయన్నారు.

విజయవాడలో రైల్వే అధికారుల ఘెరావ్

విజయవాడ, ఫిబ్రవరి 7— విజయవాడలోని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ బి. జె. పిక్లిర్, రైల్వే పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. చంద్రశేఖరన్‌లతో సహా రైల్వే అధికారులను ఆంధ్రోద్యమకారులు నేడు ఇక్కడ రైల్వే కాలనీలో కొంతసేపు ఘెరావ్ చేశారు.

రైల్వే అధికారులు కాలనీ వాసులకు కల్పించిన రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేస్తుండగా ఈ సంఘటన జరిగింది.

రైళ్ళను నడుపవద్దని రైల్వే అధికారులకు ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు.

లబ్బీపేటలో సభ

విజయవాడ, ఫిబ్రవరి 8— విజయవాడ లబ్బీపేట సెంటర్‌లో ఆదివారం సాయంత్రం బహిరంగసభ జరిగింది. కె. బి. ఎన్. కళాశాల విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్. కమలాకరరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పాలడుగు వెంకటరావు వసంత నాగేశ్వరరావు, డాక్టర్ ఎం. డి. రామారావు, దోనేపూడి బ్రహ్మేశ్వరరావు, సిహెచ్. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగిస్తూ, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని కోరారు.

పశ్చాత్తాపం "జై ఆంధ్ర" నాటికను ప్రదర్శించారు. కుమారి చెన్నుపాటి ఉష్మి పందన సమర్పణ చేశారు.

'ప్రతి ఆంధ్రుడు ప్రతిన చేయాలి'

ఎం. ఎల్. ఎ. శ్రీ వసంత నాగేశ్వరరావు విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 8 — కాపన సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఆంధ్ర దేశంలో ప్రాథమిక హక్కుల కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం కొనసాగిస్తున్న ఉద్యమంపట్ల భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అనుసరిస్తున్న విధానాలు ఖండనార్హమైనవి. అసు ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా రాష్ట్రాన్ని విభజించకుండా ఆంధ్ర దేశానికి సి. ఆర్. పి. మిలిటరీని పంపడం ప్రజాస్వామ్యానికి సమాధి కట్టడమే.

ఆమె పంపిన సి ఆర్. పి. చేస్తున్న అత్యాచారాలు, దౌర్జన్యాల వల్లనే ఆంధ్ర దేశంలో ప్రజలు రెచ్చిపోయారు. ఈ బాధ్యత ప్రభుత్వమే వహించవలసి వుంటుంది.

నాయకుల నిర్బంధాలవలన ఉద్యమం ఆగదు. ఈనాడు మొక్కోటి ఆంధ్రప్రజలు ప్రతివాడు ఉద్యమ రథసారథులేనని ఉజువు చేయాలి. వేటి పుష్పమాన్ని తీవ్రతరం చేయవలసిన ఆవశ్యకతనది.

ఎట్టి త్యాగాలకైనా సిద్ధపడి ప్రభుత్వం అశక్తత్యాలను ఎదుర్కొని రాష్ట్రాన్నిసాధించుకొనడానికి ప్రతినపూనవలెనని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా పేద ప్రజానీకం ముందుకు రావలెనని విజ్ఞప్తిచేస్తున్నాను."

చిన్న ఉద్యోగులకు ఋణ సౌకర్యాలు

బ్యాంకులవారికి కాకాని బ్రిగేడ్ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 8— కాకాని బ్రిగేడ్ అధ్యక్షులు శ్రీ అలపాటి శివాజీ, ఆగ్గినైజర్లు శ్రీ అడ్డుమిల్లి జయప్రకాశ్, శ్రీఅక్కనేని సుభాష్‌చంద్రబోసు ఒక ప్రకటన చేస్తూ "ఆంధ్రుల హక్కుల రక్షణకు, ఆత్మాభిమానాన్ని కాపాడుకోవడానికి జరుపుతున్న ప్రస్తుత పోరాటంలో పమ్మె చేస్తున్న ఉద్యోగులను ఆదుకోవడం నేడు ప్రతి ఆంధ్రుని విద్యుక్త ధర్మమని అందుకు ఉద్యోగుల సంఘాలకు బిరాలను విరివిగా ఇచ్చి తోడ్పడవలెనని. చిన్న ఉద్యోగులకు ఋణ సౌకర్యాన్ని కలుగచేయవలసినదిగా వాణిజ్య వర్గాలను. బ్యాంకులకు కోరారు.

"రాష్ట్ర విభజనకు ఆమోదిస్తేనే చర్చలు"

యూత్ ఫోరమ్ నాయకుల ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 8 — ఆంధ్ర స్వతంత్ర యూత్ ఫోరం నాయకులు శ్రీ పిన్నమనేని భూపతిరాయుడు, శ్రీ పి. నరసింహారావు ఇలా ప్రకటిస్తున్నారు:

"నేపాల్ వెళ్ళబోతూ ఆంధ్ర నాయకులతో చర్చలకు సిద్ధమని ప్రధాని చేసిన ప్రకటన ఆంధ్రు లెవ్వరికీ సంతోషదాయకం కాదు. రాష్ట్ర విభజనపట్ల ఆమె ఇంకా సందిగ్ధ వైఖరి నవలంబించడాన్ని మేము విరసిస్తున్నాము. ఇప్పుడు చర్చల అవశ్యకత ఎంతమాత్రం లేదు. కేంద్రనాయకులు దానికి వ్యతిరేకంగా భాషిస్తుంటే వారే ఆంధ్రప్రాంతాన్ని పర్యటించి అన్ని పక్షాల నాయకులతో సమాలోచనలు జరపాలి.

వెంటనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజనను అంగీకరిస్తూ ప్రకటించాలి. అప్పుడు మాత్రమే కేంద్రం వైఖరి మారిందట్టు ఆంధ్ర ప్రజలు భావించగలరు."

గన్నవరం తాలూకాలో ఆంధ్రోద్యమం ఉధృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, ఫిబ్రవరి 8— ఇక్కడికు ఎనిమిది మైళ్ళ దూరాన వున్న తేలప్రోలులో "ఆంధ్రసేన" ఆధ్వర్యాన మొన్న గొప్ప ఊరేగింపు జరిగినది రాత్రికి శ్రీ వి. ముక్తారెడ్డి నాయకత్వాన స్థానిక హైస్కూలలో బహిరంగసభ జరిగినది. శ్రీ వి. ఎం. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

సి. ఆర్. పి. తుపాకి గుళ్ళు వారికి అయ్యే వ్యయం మొత్తం ఆంధ్రులు సొమ్ము అని. ప్రత్యేక ఆంధ్రలో హరిజనులు, వెనుకబడిన తరగతులవారు మేలు పొందగలరని "ఆంధ్రసేన" అధ్యక్షులు శ్రీ మాదల తాపనకిరామ్ అన్నారు.

కుమారి మమత. సిహెచ్. రమాదేవి, శ్రీ కొడాలి దామోదరయ్య చౌదరి ప్రభృతులు సభలో మాట్లాడారు.

పెదఆవుటపల్లి

గన్నవరం తాలూకా పెదఆవుటపల్లిలో శ్రీ కొమ్మరాజు రామమోహనరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. శ్రీ మూల్పూరి బాలకృష్ణ, శ్రీ కొడాలి దామోదరయ్య ప్రభృతులు మాట్లాడారు.

దావాజిగూడెం

దావాజిగూడెంలో శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు జై ఆంధ్ర జండాను ఎగురవేశారు. శ్రీయుతులు పి. రామచంద్రప్రకాశ్యం, కొడాలి దామోదరయ్య, కిషోర్ కుమార్, కుమారి టి. ఉష ప్రభృతులు మాట్లాడారు.

గన్నవరం

శ్రీ పొట్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక ఆంధ్ర ప్రజాపరిషత్తు కార్యాలయంవద్ద బహిరంగసభ జరిగింది

శ్రీయుతులు ఆర్. ఆర్. దిట్టకవి, మొవ్వ హనుమంతరావు, టి. ఎస్ రామారావు, ఎం. రత్నబోస్ ప్రభృతులు మాట్లాడారు. శ్రీయుతులు సుధాకర్, శాంతికిషోర్, శ్రీనివాసరావు నిధాన్పట్లు నిర్వహించారు.

స్థానిక ఆంధ్ర ప్రజా సంఘం కార్యాలయానికి శ్రీ తాలాది మోహనరావు ప్రారంభోత్సవం చేశారు అధ్యక్షులుగా శ్రీ ఎస్. పాండురంగారావు, కోశాధికారిగా శ్రీ ఎ. శివప్రసాద్ ఎన్నికైనారు

"ఆంధ్రసేన" మహిళా విభాగం కార్యాలయానికి సినీనటులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు "జై ఆంధ్ర" పతాకాన్ని ఆవిష్కరించారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ చౌధురి మహమ్మద్ మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— రాజ్యసభ సభ్యుడు చౌధురి వి మహమ్మద్ నిన్న ఇక్కడ హృదోగంవల్ల మరణించారు. ఆయన వయస్సు 51 సంవత్సరాలు

శ్రీ మహమ్మద్ పాత కాంగ్రెసు అభ్యర్థిగా బీహార్ నుంచి ఎన్నికైనారు. ఆయనను అయిదు రోజుల క్రితం ఎర్లింగ్టన్ ఆస్పత్రిలో చేర్చారు.

నాయకుల అరెస్టులకు సర్వత్రా నిరసనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖండాలు, ఫిబ్రవరి 8 — శాంతియుత పద్ధతులతో క్రమశిక్షణతో ఉద్యమాన్ని నిర్వహిస్తున్న కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేనికోటేశ్వరరావును, గుంటూరు జిల్లాప్రముఖులు శ్రీ చేబ్రోలు హనుమయ్యను, విద్యార్థి నాయకుడు శ్రీ అగస్టీన్‌ను అరెస్టు చేయడంవల్ల ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, ఎం.ఎల్.సి. శ్రీ కొలూరి కోటేశ్వరరావు ఒక ప్రకటన చేశారు

ఒక ప్రక్కన సమాలోచనలకు ఆహ్వానిస్తూనే రెండో ప్రక్కన ఉద్యమ నాయకులను అరెస్టుచేయడంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి ప్రస్ఫుటమౌతున్నదని. నాయకుల అరెస్టుతో ఉద్యమం ఆగదని, వెంటనే నిర్బంధంలో వుంచినవారందరినీ విడుదల చేయవలెనని శ్రీ కోటేశ్వరరావు కోరారు.

సంయుక్త కార్యాచరణ సంఘం

రాజమండ్రిలో పొగాకు పరిశోధనా సంస్థ లేబరేటరీ భవనానికి నిప్పు : స్వల్పంగా నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 8— సెంట్రల్ టుబాకో పరిశోధనా సంస్థ లేబొరేటరీ భవనానికి ప్రత్యేక ఆంధ్ర ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దానివల్ల 1500రూపాయల మేరకు నష్టం వుండగలదని అనుకుంటున్నారు.

దాదాపు వేయిమంది వెలగతోడు గ్రామ ఆంధ్రసేన వలంటీర్లు మొన్న రాత్రి కారాదాల ఊరేగింపు జరిపారు.

శ్రీ ముత్యాల రామప్రసాదరావు ఆశీర్వాదాలతో శ్రీ బోగిళ్ళ పట్టాభిరామన్న, శ్రీ రెడ్డి పట్టాభిరామన్న రిలే నిరాహారదీక్ష చేశారు.

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ విజ్ఞప్తి

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ రాజమండ్రి శాఖ నిన్న శ్రీ ఎం. మంగరాజు అధ్యక్షతన సమావేశమై రైల్వే సంస్థలను మూసివేయాలని, నిర్బంధికి, వారి కుటుంబాలకు భద్రత లేనందువల్ల రైళ్ళను రద్దుచేయాలని రైల్వే అధికారులను కోరారు.

ఉద్యోగులు పికెటింగ్‌వల్ల సమయానికి హాజరుకాలేని కాలాన్ని ఉద్యోగులు ఏను లలో పున్నట్టుగానే పరిగణించాలని కూడా వారు కోరారు.

సమ్మెచేస్తున్న ఎస్.జి.టి.ల పట్ల ఈ సమావేశం సానుభూతి తెలియజేసింది.

మద్రాసు-హౌరా జనతా ప్రయాణీకులు

గత సోమవారంనాడు ఇక్కడకు వచ్చి కిలిపోయిన మద్రాసు-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులు 555 మందిని ఏడు ప్రయివేటు బస్సులలో ఇక్కడ మంచి బాలేరు పంపారు.

రైలును నడపడానికి సిబ్బంది భయపడ్డారు. కాబట్టి తమ కుటుంబాలపై దాడిచేయగలమని ఆందోళనకారులు బెదరించడం వల్ల కాబట్టి రైళ్ళను నడపజాలమని రైల్వే అధికారులకు సిబ్బంది స్పష్టం చేశారు.

ప్రయాణీకులను బాలేరు తీసుకొని వెళ్ళడానికి ఆంధ్రసేన, యంగ్‌టర్క్స్ ప్రయివేట్ బస్సులను పంపాడంకుగలిగారు. బాలేరుమంచి ఇంకా పైకి వెళ్ళవలసిన ప్రయాణీకులు 425 మంది వున్నారు. వారు బాలేరుచేరి అక్కడనుంచి వేరే రైళ్ళలో వెడతారు. జనతా ఎక్స్‌ప్రెస్ ఇక్కడతో ఆగిపోయింది.

సమ్మె కొనసాగింపుకు జిల్లా ఉపాధ్యాయుల నిర్ణయం

ఫిబ్రవరి 12 నుంచి 28 వ తేదీవరకు సమ్మె కొనసాగించడానికి జిల్లా ఉపాధ్యాయుల గిల్డు కార్యవర్గం నిర్ణయించింది. ఈ సమ్మెను జయప్రదం చేయవలసిందిగా కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు విజ్ఞప్తి చేస్తున్నారు.

వెలగతోడు ఆంధ్రసేనచే 2500 రూపాయల వసూలు

బాపట్లేశ్వరం, ఫిబ్రవరి 8— ఎస్. జి. టి. లకు సహాయం చేయడానికి తూర్పు గోదావరి జిల్లా వెలగతోడు ఆంధ్రసేన వారు 29 వందల రూపాయలు వసూలు చేశారు.

వర్గీకృత ప్రకటన

బెండరు నోటీసు

ది జగ్గయ్యపేట సహకార భూమి తనఖా బ్యాంకు నెం. L. B. 7
జగ్గయ్యపేట

ది. జగ్గయ్యపేట సహకార భూమి తనఖా బ్యాంకునకు 89 వేల రూపాయల ఎస్టిమేటు విలువగల ఆఫీసు బిల్డింగు నిర్మించుటకు నిర్ణీత ఫారములో వున్న సీలువేసిన బెండర్లు అప్రూవ్‌డ్ కంట్రాక్టర్ల నుంచి కోరబడుచున్నవి. కవరుపై ఎవియొక్క పేరు వ్రాయాలి.

బెండర్లు దిగువ పంతకముదారునిచేగాని వారి అధికారము పొందినవారిచేగాని ది. 9-3-73 వ తేదీ మధ్యాహ్నం 3 గం॥ల వరకు తీసుకోబడి, తిరిగి అదే రోజు సాయంత్రం 4.00 గం॥లకు అప్పటికి హాజరైన బెండరుదార్ల సమక్షములో తెరువబడును.

బెండరు షెడ్యూలు ఖరీదు రు. 25/-లు నగదుగా బ్యాంకులో చెల్లించి దిగువ పంతకముదారునుండిగాని, వారి అధికారము పొందిన వారినుండి గాని ది 6-3-73 తేదీ నుండి ది 9-3-73 తేదీవరకు ఆఫీసు పని చేయు రోజులలో పొందవచ్చును.

అగ్రిమెంటు జరిగిన తేదీనుండి 3 మాసముల లోపుగా నిర్మాణము పూర్తిచేయవలయును. అగ్రిమెంటు పద్ధతి k2 మాదిరిగానే యుండును. ప్రతి బెండరుకు ఎర్నెస్టు మనీ డిపాజిట్ రు. 2500/-లు బ్యాంకులో స్వయంగా గాని, లేదా జగ్గయ్యపేటలో చెల్లింపు అయ్యేలా బ్యాంక్ డ్రాఫ్టు పంపవలెను.

ఏ కారణము చూపకుండానే ఏ బెండరునైనా లేదా అన్ని బెండర్లను విరాకరించు అధికారం లేదా. ఏ బెండరునైనా ఆమోదించుట(Considered advantageous to the bank) అధికారము వీరు రిజర్వు చేసుకొనియున్నారు.

(సం) వాసిరెడ్డి మంజూశ్రీ
ప్రెసిడెంటు.

బందరు రజరజన సేవా సంఘంవారు ప్రత్యేకాంధ్రను కోరుతూ జరిపిన ఊరేగింపు

టెలిఫోన్ ఉద్యోగిపట్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్ దురుసుతనం

నిరసనగా నెల్లూరులో తంతి-తపాలా శాఖకు చెందిన సిబ్బందిచే ఆఫీసుల బహిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 8— నిన్న ఉదయం టెలిఫోన్ డిపార్టుమెంటుకు చెందిన మెకానిక్‌ను, ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ తమ మనిషిగా గుర్తించనప్పటికీ, ఎక్స్ఛేంజివద్ద డ్యూటీలో వున్న పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు అడ్డగించారు. పైగా ఉద్యోగులను తిట్టినట్టు తెలుస్తున్నది. దీనితో ఎక్స్ఛేంజివద్ద ఉద్రిక్తత ఏర్పడింది. ఉద్యోగులను అగౌరవపరచినందుకు నిరసనగా తంతి-తపాలా ఉద్యోగులు నిన్నకార్యాలయాలనుంచి బయటకువచ్చారు.

ఆఫీసుల బహిష్కరణకు తంతి-తపాల ఉద్యోగుల నిర్ణయం

పట్టణ సమన్వయ సంఘం, తంతి-తపాల శాఖకు చెందిన వివిధ యూనియన్ అత్యవసర సమావేశం నిన్న జరిగింది.

భద్రత లేని పరిస్థితులు దృష్ట్యా తమ కార్యాలయాలకు హాజరుకారాదని టెలిఫోన్ ఎక్స్ఛేంజి, పోస్టాఫీసులు, ఆర్. ఎం. ఎస్. సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసుల సిబ్బంది నిశ్చయించారు.

తంత-తపాల శాఖ అధికారులు నిన్న పట్టణ సమన్వయ సంఘం నాయకులతో చర్చించి అన్ని అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాలను నిరవధికంగా మూసివేయాలని నిశ్చయించినట్టు తెలుస్తున్నది. పోస్టాఫీసులను కూడా మంగళ, గురు, శని, ఆదివారాలలో మూసివేయాలని నిశ్చయించారని తెలుస్తున్నది.

అయితే, అధికారులు మాత్రం అన్ని రోజులు ఆఫీసులకు హాజరవ్వాలని, అటెండెన్సు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టిన తరువాత వెళ్ళిపోవాలని ఆదేశాలు వచ్చినట్టు తెలుస్తున్నది.

ఉద్యమకారుల బెదిరింపుల దృష్ట్యా ఈ చర్య తీసుకున్నారు.

ఆఫీసులను మూసివేయాలని పట్టణ సమన్వయ సంఘం సమావేశం తంతి-తపాల శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసింది. అధికారులు ఈ మేరకు ఉత్తర్వు చేయని ఎడలో ఈ నెల 9వ తేదీనుంచి అన్ని తంతి-తపాలాశాఖ కార్యాలయ ఉద్యోగులను విధులకు హాజరుకాకుండా వత్తిడి చేయగలమని సమావేశం హెచ్చరించింది.

ప్రభుత్వం జీపు దగ్ధం

రహదారు, భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయానికి చెందిన జీపును నిన్న కొందరు తగులబెట్టారు. పోలీసులు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్ళి మంటలను ఆర్పివేశారు.

జీపు టాప్‌కు వుండే కాన్వాస్ కవర్, సీట్లు మాత్రం కాలిపోయాయి.

టెలిఫోన్ కనెక్షన్లను కూడా తెంచివేశారు. డి. ఎస్. పి. శ్రీ అనంతరామిరెడ్డి, ఇన్‌స్పెక్టరు శ్రీరామమూర్తి, సబ్ ఇన్‌స్పెక్టర్లు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్ళారు.

ప్రత్యేకాంధ్రోద్యమకారులు మొన్న భారత ఆహార సంస్థ కార్యాలయంపై దాడి జరిపి వర్షిషర్, కరెంటు వైర్లను ధ్వంసం చేశారు.

ఉద్యమకారుల ముసుగులో సమైక్యతావాదులహింసాకాండ

ఉద్యమకారుల ముసుగులో సమైక్యతావాదులు హింస, దౌర్జన్య చర్యలు సాగిస్తున్నారని. అహింసాయుతులైన ఉద్యమ కార్యకర్తలు ఈ విషయంలో అప్రమత్తంగా వుండాలని ప్రకాశం జిల్లా సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనరు యస్యల శ్రీ పై. ఆర్. కె. రెడ్డి నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

చినగంజాం స్టేషన్ వద్ద జరిగిన రైలు ప్రమాదం, సమైక్యతావాదులు చేసిన దుష్కృత్యమేనని ఆయన అన్నారు. ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి వారు ప్రయత్నిస్తున్నారని శ్రీ రెడ్డి ఆరోపించారు.

ప్రత్యేకవాదులు ప్రశాంతంగా ఉద్యమం నిర్వహిస్తున్నారన్నారు. ఆంధ్రుల ఓటమిని ఎరీక్షించడం మంచిదికాదని. ఇప్పటికైనా ప్రత్యేక రాష్ట్రం ప్రకటించకపోతే శాంతియుతంగా సాగుతున్న ఆందోళనను ఎవరూ నిలువలేరని ఆయన అన్నారు.

ఫాసిస్టు ఇందిరా గాంధి వ్యతిరేక నినాదం

స్థానిక నేతాజీ విద్యార్థి యువజన పరిషత్తు ఆధ్వర్యంలో నిన్న ఇక్కడ 'ఫాసిస్టు ఇందిరా గాంధి వ్యతిరేక దినం' జరిగింది.

ఈ సందర్భంగా పెద్ద ఊరేగింపు, తర్వాత టౌన్ హాలులో బహిరంగ సభ జరిగాయి.

సభకు శ్రీమతి రేచాల దమయంతీదేవి అధ్యక్షత వహించారు.

పై దా సుశీలమ్మ, శ్రీ పై. సి. రంగారెడ్డి, రేచాల దమయంతీదేవి, విద్యార్థి నాయకులు ప్రసంగించారు.

"ఆంధ్ర దేశంలో పోలీసు రాజ్యం"

పొన్నూరు సభలో డి.ఎం.కె. నాయకుని అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, ఫిబ్రవరి 8— ప్రత్యేకాంధ్ర కోసం ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన స్వార్థ పరవర్గాల ప్రేరణతో కూడినదే కాని, ప్రజా ఉద్యమం కాదన్న వాదనను లోక సభలో డి. ఎం. కె. పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ జి. విశ్వనాథన్ ఖండించి ఇది నిస్సందేహంగా ప్రజా ఉద్యమమేనని, పార్టీ మత, కుల వివక్షత లేకుండా యువతీ యువకులు, వృద్ధులు అబాలగోపాలంఆందోళన పాల్గొన్నారని మొన్న రాత్రి ఇక్కడ స్పష్టం చేశారు.

ఇక్కడ జరిగిన బహిరంగ సభకు సుమారు 30 వేల మంది హాజరైనారు.

ఆంధ్రదేశంలో ఎన్నులు వమూలు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేసే ప్రజాస్వామం లేదని, పోలీసు రాజ్యం వుందని విమర్శించారు.

ఆంధ్రదేశంలో ఏకాక మొత్తం దేశంలోని తెళ్ళలో పోలీసు లేని విధంగా ముక్కోటి ఆంధ్రులు అరెస్టులు కావాలని అన్నారు.

ప్రతిపక్ష పార్టీలన్నీ తీవ్రంగా ప్రతిపాదించడానికి కూడా ముల్కీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేసిన ఇందిరా గాంధి ప్రతిపాదనకు ప్రజాస్వామ్యాయ రాజకీయ పక్షాన్ని నెలకొల్పాలని ఆంధ్రులకు ఆయన సలహా ఇచ్చారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజల మనోభావాలను గుర్తించకుండా పన్తెక్యతా వాదులైన కరుణానిధియ్యా, వెంకటస్వామి లను ఇందిరా గాంధి మంత్రివర్గంలో చేర్చుకొన్నారని విమర్శించారు.

ఆంధ్రలో పర్యటించి పరిస్థితులు తెలియచెప్పవలసిందిగా తమ పార్టీ తనను ఆదేశించినదని కూడా శ్రీ విశ్వనాథన్ పేర్కొన్నారు.

ఆంధ్ర ఉద్యమానికి తమ పార్టీ పూర్తి సహాయ సహకారాలువుంటాయని డి ఎం. కె. నాయకుడు ప్రకటించారు.

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ఇండియాలో ప్రజాస్వామ్యానికి గౌరవం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.

సభకు డాక్టర్ టి. వెంకయ్య అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పె. వెంకటరావు, టి.ఎస్. ప్రసాదరావు, జి. కొయబాబా మాట్లాడారు.

చిల్లకల్లు సమితి సమన్వయ సంఘం ఏర్పాటు

నందిగామ, ఫిబ్రవరి 8— శ్రీ అంబటి పూడి రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన చిల్లకల్లు సమితి సమన్వయ సంఘం ఏర్పాటు అయింది. కన్వీనరుగా డాక్టర్ కొడాలి నాగేశ్వరరావు, జాయింట్ కన్వీనర్‌గా శ్రీ ఇంటూరి సూర్యయ్య ఎన్నికయ్యారు. జగ్గయ్యపేట పట్టణ సమన్వయ సంఘం కన్వీనర్‌గా కూడా డాక్టర్ కొడాలి నాగేశ్వరరావు ఎన్నికయారు.

కలుగజేసుకోవలసి వచ్చిందని పక్షులు ప్రస్తావించారు. కాందిశీకులు వస్తున్నారు ఇంకా ఎందుకు వసూలు చేస్తున్నారని కూడా వారు ప్రశ్నించారు.

పొట్టెంపాడులో బహిరంగ సభ

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ పొట్టెంపాడులో నిన్న బహిరంగసభ జరిగింది.

శ్రీ మోపూరు రఘునాథరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వేమారెడ్డి వెంకటరెడ్డి, ఎం గోపాల కృష్ణారెడ్డి, కె. శ్రీనివాసులు రెడ్డి, డి. శ్రీనివాసులురెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

ఉద్యమంలో మరింత కృషి చేయాలని, రాష్ట్రం తప్పకుండా సాధించగలమని శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి అన్నారు.

పొట్టెంపాడు సర్పంచ్ శ్రీ డి. శ్రీనివాసులురెడ్డి పరిపత్తు అధ్యక్షునికి 500 రూపాయలు విరాళం ఇచ్చారు. గ్రామస్తులు కూడా 500 రూపాయలు ఇచ్చారు.

ఎన్. జి. ఓ. ల సహకార్థం విరాళాల సేకరణకై పై నాయకులు నిన్న పెక్కు గ్రామాలలో పర్యటించారు.

వారు 50 పుట్ల ధాన్యం వసూలు చేశారు. పావిరెడ్డిపాలెం అయిదు, మాచెర్ల వారిపాలెం అయిదు, పాడూరు ఆరు, పొట్లపాడు ఏడు, వెంకన్నపాలెం మూడు. ఇందుకూరి ఎదిగి కొత్తూరు బాలగు. పొట్టెంపాడు ఏడి పుట్ల ధాన్యం విరాళంగా ఇచ్చాయి.

తెనాలి ప్రాంతంలో రోడ్లకు పెద్ద గండ్లు

రాకపోకలకు పూర్తి అంతరాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఫిబ్రవరి 8— అయిదవ తేదీ అర్ధరాత్రి మొదలు 15 వ తేదీ అర్ధరాత్రి వరకు తెనాలి పట్టణంలో 144 వ సెక్షన్‌ను విధించినట్టుగా ప్రకటించారు. పోడాబుల్లె అమ్మకం, ప్రదర్శనలపై ఆంక్షలను విధించారు. ఉద్యమం నిర్వాహకులను కొంత మందిని అరెస్టు చేశారు.

అయినా, ఉద్యమం ఉధృతి తగ్గకుండా కొనసాగించడానికి అనేక మంది రహస్యంగా తీవ్రమయిన కృషి చేస్తున్నారు.

దుగ్గిరాలవద్ద తెనాలి-విజయవాడ రోడ్డుకు గండికొట్టారు. టెలిగ్రాఫ్ లైన్స్ కొన్ని త్రెంచివేశారు. అరీ అండ్ బి డిపార్టుమెంట్‌వారు గండిని పూడ్చడంలో విఫలం కావడంతో సి. ఆర్. పి. బలాలను మోహరించవలసి గండిని పూడ్చారు.

కూచిపూడి-మందూరు మధ్య కూడా రోడ్డుకు అలవిగానంత పెద్ద గండికొట్టారు. ట్రాఫిక్ ఆగిపోయింది.

చిన్నకాల్వ, టూరిస్టు బస్సులు కూడా చాలవరకు ఆగిపోవడంతో ప్రయాణ సౌకర్యాలు పూర్తిగా స్తంభించిన పరిస్థితి ఏర్పడినది.

ప్రింటర్ల వితరణ

తెనాలి, ఫిబ్రవరి 8 — గత మూడు నెలలుగా సాగుతున్న ప్రత్యేకాంధ్ర ప్రజోద్యమంలో పాల్గొంటున్న వివిధ తరగతుల ఎన్. జి. ఓ. లు, పోర్టుకాస్ ఎంప్లాయీలకు తెనాలి మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ వారు అయిదు బస్తాల బియ్యాన్ని వ్యయంగా వచ్చారు.

ఈ కార్యక్రమం నిర్వహణలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. బసవయ్య, కార్యదర్శి శ్రీ కూచిభొట్ల నిరంజనరావు విశేషంగా కృషి చేశారు

తెనాలి తాలూకా ఆంధ్ర సంఘర్ష సమితి

తెనాలి, ఫిబ్రవరి 8— "ఆంధ్ర సంఘర్ష సమితి" జాయింట్ కన్వీనర్ శ్రీ టి. రామాచార్యులు తెనాలి తాలూకా ఆంధ్ర సంఘర్ష సమితికి ఈ కిందివారు సభ్యులైనట్టు తెలియచేశారు:

శ్రీ మల్లాది రామకృష్ణప్ప కన్వీనర్, డాక్టరు టి రామయ్య, సర్వశ్రీ గాలి సూర్యనారాయణ, భర్తిపూడి సీతాపతి, లంకిరెడ్డి సాంబిరెడ్డి, కోడూరి సాంబశివరావు, చుండూరు నాగేశ్వరరావు, తొన్నాదుల శంకరరావు.

దోనేపూడి మహిళా మండలి

తెనాలి, ఫిబ్రవరి 8— గుంటూరుజిల్లా తెనాలి తాలూకా దోనేపూడి గ్రామ మహిళా మండలివారు శ్రీమతులు సుందర సుశీల, బొప్పన జయప్రద, విమ్మగిడ్డ రూన్సీలక్ష్మి, వెలిగళ్ళ సీతారావమ్మ తాము పేకరించినదు. 1116లను ఆంధ్రప్రజాపరిషత్తు నాయకులు శ్రీ తాగర్లమూడి చంద్రమౌళికి సమర్పించారు.

శ్రీ చంద్రమౌళి వాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సహాయపడుతున్నవారికి తమ కృతజ్ఞతలను తెలియచేస్తూ తమకు అందచేసిన మొత్తాలలో సగం స్థానికోద్యోగులకు, సగం జిల్లాపరిషత్తులలోని ఉద్యోగులకు అందజేయగలమని ప్రకటించారు.

శ్రీ వి. చంద్రయ్య, శ్రీ వి రాఘవయ్య ఒక్కొక్కరు 116 రూపాయలు సమర్పించారు.

చిలువూరు

తెనాలి తాలూకా చిలువూరు పౌరులు సమ్మె చేస్తున్న వాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సహాయార్థం వసూలుచేసిన ధాన్యంలో ఈమని సమితి ఉద్యోగులకు అరుకింటాన్ను, గ్రామంలో వి నలుగిన తరగతి మలేరియా, ఎంప్లాయీ ఉద్యోగులకు నాలుగు కింటాన్ను ధాన్యాన్ని ఎంచి తమ ఉదారతను ప్రకటించారు.

అమరలూరు

వాన్ గెజిటెడ్ ఉద్యోగుల సహాయార్థం స్వతంత్ర పార్టీ నాయకులు, పంచాయతీ సర్పంచ్ శ్రీ సోంపల్లి శివరామకృష్ణయ్య, శ్రీ కొత్తపల్లి సుబ్బారావు, శ్రీ చదలవాడ పున్నారావులు గ్రామ ఆంధ్ర ప్రజా పరిషత్తు కార్యాలయద్వారా గ్రామంలో ఇంతవరకు వసూలు చేసిన 48 బస్తాల ధాన్యాన్ని ప్లాంటెంటు సభ్యులు, ఆంధ్ర ప్రజాపరిషత్తు నాయకులు శ్రీ తాగర్లమూడి చంద్రమౌళికి సమర్పించారు.

విశాఖపట్నంలో కాకాని బ్రిగేడ్ స్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8— రాజకీయాలతో సంబంధంలేని కాకాని "బ్రిగేడ్" సంస్థను ఇక్కడ ఇటీవల స్థాపించారు.

ఈ బ్రిగేడ్‌లో ఇప్పటివరకు అయిదు వందలమంది సభ్యులు వున్నారు.

ఈ బ్రిగేడ్‌కు ఆర్థిక వనరులను సభ్యుల నుంచే వసూలుచేస్తారట కాని ప్రజలవద్ద నుంచి చందాలు వసూలుచేయరట.

ఈ కాకాని బ్రిగేడ్‌కు చెయిర్మన్‌గా శ్రీ పి. ఎస్. జాకోబ్, కార్యదర్శిగా అబ్దుల్ రహిమాన్ వ్యవహరిస్తున్నారు.

పొగాకు నిల్వల విడుదల సమస్య

తెనాలి, ఫిబ్రవరి 8— ఆంధ్ర ప్రజా పరిషత్ కార్యదర్శి శ్రీ యలమంచిలి శివాజీ ఇలా ప్రకటిస్తున్నారు:

రవాణా సౌకర్యాల లోపం, ఉద్యమం వల్ల ఉద్భవించిన తదితర ఇబ్బందులవల్ల పొగాకు కొనుగోలుచేయడం కాని వదిగా వ్యాపారస్తులు చిత్రించడం విడ్డూరం. ఎప్పటివలెనే ఆయా గ్రామాలకు తమ ఏజెంట్లను పంపి, అక్కడే పొగాకు కొనుగోలుచేయడంలో వారి కున్న ఇబ్బంది ఏమిటో అర్థంకాకుండా వున్నది.

అంతేకాక ఉద్యమకారులు, కార్యకర్తలు పొగాకు రవాణాకు తగిన రక్షణలు కల్పిస్తారని హామీ ఇస్తున్నాము. ఐ. ఎస్. టి. డి. గోడౌన్, నెక్కలి, వి. ఐ. టి., నవభారత్ మొదలైన పొగాకు కంపెనీలు తమకువరుకు తొలగించి బాండు యిచ్చిన రైతులకు అడ్వాన్సులు ఎందుకు ఇవ్వకూడదు? అవసరమయితే ముడి సరుకును పొగాకుబ్యారన్‌లు కూడా పూచీఉంచుకొనవచ్చు.

వ్యాపారస్తులు ఈ అత్యవసర పరిస్థితులలో వారి శ్రేయస్సును విస్మరించరాదు. దొరతనం వారితో తమకు వున్న లాలూచీల వల్ల ఉద్యమాన్ని దెబ్బతీసే చర్యలకు పొగాకు వ్యాపారులు ఒడిగడితే వారికే దెబ్బ తప్పదని గ్రహించగోరతాము."

ముఖ్య ప్రకటన

ది కె. సి. పి. లిమిటెడ్ వాటాదార్లకు వారి ఫైనల్ డివిడెండు వారంట్లు తాలూకు డబ్బు ఉయ్యూరు ఆఫీసులో యివ్వబడును. గాన, అందరు వెంటనే వచ్చి **10-3-1973** లోపుగా తీసుకొనవలసినదిగా కోరడమైనది పై తేదీలోగా తీసుకొనని డివిడెండు వారంట్లు వాటాదార్లకు పోస్టుద్వారా పంపబడును.

ఉయ్యూరు
8-2-1973

ది కె. సి. పి. లిమిటెడ్,
ఉయ్యూరు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
ఎక్సైజు డిపార్టుమెంటు

ఆఫీసు ఆఫ్ ది జనరల్ మేనేజరు.
గవర్నమెంటు డిస్టిల్లరీస్, హైద్రాబాద్ (ఆం.ప్ర.)

నిఆర్. నెం. 3240/72-73/B4 తేదీ 8-1-1973

నోటిఫికేషన్

విజాయాబాద్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, విజాయాబాదునుంచి 3000 మెట్రిక్ టన్నుల మొలాస్సెస్ (ఎక్కువ లేదా తక్కువ కావచ్చు) మరియు 2000 మెట్రిక్ టన్నుల మొలాస్సెస్ తల్లవల్లి షుగర్స్ లిమిటెడ్, చల్లవల్లి, కృష్ణాజిల్లానుంచి గవర్నమెంటు డిస్టిల్లరి, కామారెడ్డి, క్రియర్ విజాయాబాద్ జిల్లా ఆంధ్రప్రదేశ్‌కు ట్రాన్స్‌పోర్టింగ్ మరియు సప్లయికు ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్లనుంచి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఒక మెట్రిక్ టన్ను మొలాస్సెస్‌కు ట్రాన్స్‌పోర్టు ఛార్జి దిగువవానిలో కలుపవలయును.

1. మొలాస్సెస్ విలువ (కంట్రోలు రేటు ఎకారము), పైన పేర్కొన్న మొలాస్సెస్ మొత్తము పైన తెలియపర్చబడిన షుగర్ ఫ్యాక్టరీనుంచి లిఫ్టుచేసి గవర్నమెంటు డిస్టిలరీకి సప్లయిచేయుటకు ఎన్నికైన టెండరుదారునకు మొలాస్సెస్ కంట్రోలు అర్డరు. 1961 క్రింద పర్మిట్ జారీచేయబడును.
2. ట్రాన్సుపోర్టు విలువ: (మెట్రిక్ టన్ను ఒకటికి ధర)
3. ఇన్సూరెన్సు ఛార్జీలు లోడింగ్ మరియు అన్‌లోడింగ్ వగైరా (విజాయాబాద్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ & మెస్సర్స్ తల్లవల్లి షుగర్స్ లిమిటెడ్, తల్లవల్లి, కృష్ణాజిల్లా) మరియు డెస్టినేషన్ (గవర్నమెంటు డిస్టిల్లరీ, కామారెడ్డి)
4. లీకేజీలు.
5. స్థానిక పన్నులు-వున్నచో-గురించి వెయిమెంట్ ఛార్జీలు.
6. గవర్నమెంటు డిస్టిల్లరీ, కామారెడ్డికి మొలాస్సెస్ సప్లయిచేయుటకు కనీసం 15 రోజుల సప్లయికుగాను రిజర్వు స్టాకు మెయింటునెన్సు (రోజువారీ సరాసరి ఉపయోగము-25 మెట్రిక్ టన్నుల మధ్య)

గవర్నమెంటు డిస్టిల్లరీ, కామారెడ్డికి మొలాస్సెస్ సప్లయిచేయుట, టెండర్లు ఆమోదించిన తర్వాత ప్రారంభమగును.

గవర్నమెంటు డిస్టిల్లరీ, కామారెడ్డివద్ద డెలివరీ చేయబడిన, తుది వెయిమెంటు అయిన మొత్తానికి మాత్రమే చెల్లింపు జరుపబడును.

క్వింటాలు ఒకటికి రు. 1/- కు సమానమైన ఎర్నెస్టుమనీ టెండర్లు. జనరల్ మేనేజరు, గవర్నమెంటు డిస్టిల్లరీ, నారాయణగూడ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో డిపాజిట్ చేసి ఒరిజినల్ చలాను టెండరుకు జతపరచవలయును.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా అంగీకరించుట లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము, జనరల్ మేనేజరు, గవర్నమెంటు డిస్టిల్లరీస్, నారాయణగూడ, హైదరాబాద్ వారు రిజర్వుచేసుకొని వున్నారు. తరువాత, ఒక వారం నోటీసు యిచ్చి కంట్రాక్టు రద్దు చేయబడును.

టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ 23-2-1973 మధ్యాహ్నం గం॥ 3.00లు అయివున్నది

టెండరు, జనరల్ మేనేజరు గవర్నమెంటు డిస్టిలరీస్, నారాయణగూడ, హైద్రాబాద్, ఆం. ప్ర. వారి కార్యాలయములో 23-2-1973 తేదీ సాయంత్రం గం. 4-00 లకు జనరల్ మేనేజరువారి ముందు లేదా వారిచే అనుమతి పొందిన అధికారి ముందు అప్పటికి హాజరయిన టెండరుదార్లు లేదా వారి అధికారయుత ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

మరితుల వివరములు, టెండరు ఫారములు మరియు ట్రాన్స్‌పోర్టుకు సంబంధించిన యితర వివరములు జనరల్ మేనేజర్, గవర్నమెంటు డిస్టిల్లరీస్, నారాయణగూడ, హైదరాబాద్ వారి కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయు రోజులలో పొందవచ్చును. డాకీగాను రు. 5/- లు చెల్లించవలయును.

జనరల్ మేనేజరు,
గవర్నమెంటు డిస్టిల్లరీస్, హైద్రాబాద్, ఆం. ప్ర.

పదవ తేదీన ఆంధ్రలో సామూహికనిరాహారదీక్షలు

లక్ష్యసాధనకై పునరంకితం కావడానికి తలపెట్టినట్టు కాకినాడలో శ్రీ తెన్నేటి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, ఫిబ్రవరి 8— పదవ తేదీన నిర్ణయించిన సామూహిక నిరాహార దీక్షలు అత్మశుద్ధికోసం, లక్ష్యసాధనకు పునరంకితం కావడానికే తలపెట్టడం జరిగిందని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న సాయంత్రం ఇక్కడ తెలియజేశారు.

ఈ నిరాహారదీక్షలను పవిత్రమైన మనస్సుతో చేయాలని ఇంటివద్దనో, సమీపంలోని సముద్రం లేదా నది, లేదా తటాకంలోనో స్నానంచేసి సామూహిక దీక్షలో పాల్గొనవలసిని అన్నారు.

ప్రతి ఒక్కరు ఈ విధంగా ప్రతిజ్ఞయినా లని ఆయన సూచించారు.

"ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల ప్రజల శాశ్వత సుఖ సంతోషాలకోసం, ప్రయోజనాలకోసం, ప్రత్యేకాంధ్రరాష్ట్రం అవతరించేవరకు నిస్వంకియంగా కృషి చేస్తాను.

"పవిత్రమైన ప్రజా జీవితానికి, విజాయతీతో కూడిన పరిపాలనకు ఎన్నికైనా కానియమించబడినాకాని ప్రజాసేవ చేయడమే మహాదావకాశంగా భావించి, స్వార్థంకోసం కాక, ఇప్పుడు దేశ్లాచెదరైన ఆరిక వ్యవస్థను పునర్నిర్మించేందుకు కృషిచేస్తాను, అధికారాన్ని దుర్వినియోగంచేయను.

"అవసరంగా ఎవిచేసి రాష్ట్రంలో ఉత్పత్తి ఇతర రాష్ట్రాలలోకంటె అధికంగా చేస్తాను. భూసంస్కరణలను అమలుచేయడంలో నా పాత్రను నేను నిర్వహిస్తాను.

"పట్టణీకరణకాని లేదా ఇతర విధాలుగా కాని వెనుకబడిన ప్రాంతాలను ప్రాముఖ్యతల ప్రాతిపదికపై అభివృద్ధిచేయడానికి గైకొనే అన్ని చర్యలకు అన్నివిధాలా సహకరిస్తాను. బలహీనవర్గాల జీవన ప్రమాణాన్ని పెంచడానికి తోడ్పడతాను.

"అన్నిటికంటెమించి విజాయతిగా, క్రమశిక్షణతో

ఆంధ్ర–తెలంగాణా ప్రజామైత్రి సంఘం

గుంటూరులో కొత్తగా ఏర్పాటు

గుంటూరు, ఫిబ్రవరి 8— ఇటీవల ఆంధ్ర, తెలంగాణా ప్రజామైత్రి సంఘం ఈ కింది కార్యవర్గంతో నూతనంగా ఏర్పడినది. గౌరవ అధ్యక్షులు: శ్రీ తాగర్ల మూడి చంద్రమౌళి (ఎం. పి.), గౌరవ పోషకులు: శ్రీ తెల్లాకుల తాలయ్యశెట్టి. అధ్యక్షులు: బండా కోటేశ్వరరావు. ఉపాధ్యక్షులు: శ్రీమతి లలితా చంద్రహాస. శ్రీ విశ్వనాథ్ హనుమాన్ శేర్. కుమారి భారతిలక్ష్మి. వింజమూరి రాజగోపాలాచారి. వట్టిపురాను సుబ్రహ్మణ్యంగార్లు. మహిళా విభాగ కన్వీనర్: కుమారి పి. లీలావతి. ప్రధాన కార్యదర్శి: శ్రీ యం. యస్. పోషకులు: శ్రీ తెల్లాకుల తాలయ్యశెట్టి. చింతలపాటి.

నేడే : విజయవాడ — శ్రీ వెంకటేశ్వర (ఎ. సి.) లో

తప్పక చూడండి! మేరే అప్నే

ఈస్ట్‌మన్‌కలర్

వినోద్‌ఖన్నా, శత్రుఘ్నసిన్హా, భవికాకుమారి

ఇంతవరకూ ఏబిత్రంలో చూడని థ్రిల్లింగ్ ఫైట్స్‌తో వినోద్‌ఖన్నా, శత్రుఘ్నసిన్హా పోటీపడి నటించిన చిత్రం

మీనాక్షి, మీనాక్షి చౌధరి

అమితాబ్‌బచ్చన్

నేడే చూడండి! మ్యాట్నీతో ప్రారంభం!

విజయవాడ — శేష్‌మహల్
గుంటూరు — లిటిల్ కృష్ణా
తెనాలి — రాజ్యం పిక్చర్ ప్యాలెస్

మానవతా

(ఈస్ట్‌మన్ కలర్)

రాధా సలూజా

(దోరాహ ఫేం)

స్వరూప్‌దత్

(ఉపహార్ ఫేం)

మ్యూజిక్ : కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

డిరెక్ట్ : శ్రీ విజయకృష్ణ.

MAANAVATA

పొగాకు రైతుల ఇబ్బందులు

గుంటూరుజిల్లా ప్రముఖుల విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 8— పార్లమెంట్ సభ్యుడు శ్రీ తాగర్లమూడి చంద్రమౌళి, శ్రీ బాచిన సుబ్బారావు. గుంటూరుజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ గణపా రామస్వామిరెడ్డి. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కట్టా నరసింహారావు ఒక సంయుక్త ప్రకటనలో ఇలా తెల్పుతున్నారు:

"అతివృష్టి, అనావృష్టికి గురై ఎన్నో కష్టాలు నష్టాలుపడి. పెచ్చు వడ్డీలకు తెచ్చి, పెట్టుబడులు పెట్టి రైతులు పండించినపంట సకాలంలో అమ్ముకొనుటకు అనేక ఇబ్బందులు పడుతున్నట్టు తెలుస్తున్నది. ఈవిధంగా రైతు పండించిన పంటలు పొగాకు వ్రత్తి మిర్చి, ధనియాలు, పగైరాలు అమ్ముకొనడంలో రైతులు ఇబ్బందులు పడుట చాల విచారకరమైన విషయం.

"ఈ సందర్భంలో అనేక మంది వ్యాపారస్థులు ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని అడ్డుగా పెట్టుకొని రైతులు తీసుకొనివచ్చే పంటలు చాల తక్కువ ధరకు అడుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ ఉద్యమంలో అన్ని విధాల తోడ్పడుతున్న రైతులకు ఈ విధంగా నష్టం కలుగజేసి అధిక లాభాలు అర్జించే తలంపు వున్న వ్యాపారస్థులకు ఇది మంచి పద్ధతి కాదని తీవ్రంగా హెచ్చరిస్తున్నాము.

"పొగాకు వ్యాపారస్థులు ఇంతవరకు పొగాకు కొనుగోలు చేయడంలో ఆలస్యం చేయడానికి గల కారణం తెలియడం లేదు. ఇదివరకే వ్యాపారస్థులు కొనుగోలు మొదలు పెట్టవలసి వున్నది. కాని అనేకమంది వ్యాపారస్థులు ఉద్యమం తీవ్రంగా వున్నందున ఇప్పట్లో వ్యాపారం మొదలుపెట్టే దశలో లేనట్టు చెబుతున్నారట. ఉద్యమానికి, పొగాకు కొనుగోలు చేయడానికి ఎట్టి సంబంధంలేదు. ఇదే విధంగా వ్రత్తి, మిర్చి వగైరాలు కొనుగోలు చేయడంలో వ్యాపారస్తులు సాకులు వల్లించడం రైతులకు అన్యాయం చేయడం కాగలదు. కావున పొగాకు, వ్రత్తి వగైరా వ్యాపారస్తులు వెంటనే వ్యాపారం మొదలుపెట్టి రైతులకు, ఉద్యమానికి చేయూత నివ్వవలసినదిగా కోరుతున్నాము.

"అతి కష్టించి పండించిన పంటలు అమ్ముకొనడంలో రైతులకు అన్ని విధాల సహకరించవలసినదిగా కోరుతున్నాము. వ్యాపారస్థులుకాని, రైతులుకాని తీసికు వచ్చు పంటల లారీలనుకాని, బండ్లనుగాని ఏ విధంగా అభ్యంతరం చేయరాదని అందోళనకారులను కోరుతున్నాము.

"అదే విధంగా తెలంగాణానుంచి వచ్చు దార్మినార్ సిగరెట్లను కొనరాదనే ప్రకటనలు ఈ మధ్యనే విన్నాము. దార్మినాదు సిగరెట్లు తయారగుచున్నది హైద్రాబాదు నగరంలో నైనప్పటికి దానికి కావలసిన నాటుపొగాకు అధికభాగం గుంటూరు గోదావరి జిల్లాల వంటి ప్రాంతాలేనన్న సత్యం అందరికి తెలిసినదే. అంతేకాక ఆంధ్రవారు, తెలంగాణా వారు ప్రత్యేక రాష్ట్రాన్నే కోరుతున్నారు. కాబట్టి, ఒకరి నొకరు ద్వేషించుకొనే పద్ధతిలో వద్దనరాదని కోరుతున్నాము. ఉభయ ప్రాంతాలవారికి ప్రత్యేక రాష్ట్ర వాంఛ వున్నది. కావున ఉభయులం మిత్రులమే. ఒకరికి నష్టం కలిగించే పనిని మరొకరు చేయరాదని. ఇరువురి ధ్యేయం ఒకటేనని ఆంధ్ర, తెలంగాణా ఉద్యమకారులను కోరుతున్నాము".

'విద్యుచ్ఛక్తి కోతవల్ల వాణిజ్యపు పైర్లకు దెబ్బ'

ఎం.ఎల్.ఎ. శ్రీ యడ్లపాటి వెంకట్రావు ఆందోళన

విజయవాడ, ఫిబ్రవరి 8— శాసన సభ్యులు శ్రీ యడ్లపాటి వెంకట్రావు నిన్న ఒక ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా తెలియచేశారు:

"గుంటూరుజిల్లాలో తెనాలి, రేపల్లె, బాపట్ల, గుంటూరు తాలూకాలలో వ్యవసాయానికి ఉపయోగపడు ఎలెక్ట్రికల్ మోటార్ల కింది బాజిజ్య పంటలు విద్యుచ్ఛక్తి పరిగా సరఫరాకానందున దెబ్బతినిపోతున్నాయి.

తమలపాకు తోటలు, పసుపు తోటలూ చెరకు తోటలు పూర్తిగా ఎండిపోయి, భారీ ఎత్తున నష్టం సంభవించే పరిస్థితులు ఏర్పడినాయి.

ప్రతి నాలుగయిదు రోజులకు ఒకసారి నీరు ఇస్తేనే తప్ప నీటిలేని పరిస్థితులలో బాపట్ల తాలూకా చింతలపూడి, అలూరు మొదలయిన గ్రామాలలో ఆకు తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

పసుపు తోటలకు కూడా మూడు వారాలకు పైగా నీరు లేదు.

వెంటనే విద్యుచ్ఛక్తిని ఎక్కువగా సరఫరాచేసి, చేసినది కూడా క్రమపద్ధతిలో చేస్తేనే విసా ఈ పైరులను రక్షించుకొనడం చాల కష్టం.

నివారింగా ఖర్చుపెట్టిన చిన్న రైతాంగం చాల భయాందోళనలను వ్యక్తపరుస్తున్నది."

పొగాకు రైతులకు తోడ్పాటు: ఇద్దరు ఎం. ఎల్. ఏ.ల విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 8— శాసన సభ్యులు శ్రీ పీటర్‌పాల్, శ్రీ బొబ్బాల సత్యనారాయణ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ పొగాకు కంపెనీలను పిలిచేయించి, రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10

Editor : Narla Venkateswara Rao

అడుగడుగునా ఎదురౌతున్న అవాంతరాలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న ఆంధ్రోద్యమంలో పాటపంచుకుంటూ విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న చిత్రం:

9 వ వారం

యం.యస్.రెడ్డి సమర్పించు సుందరం మూవీస్

ఊరికి ఉపకారి

నిర్మాత: మోహన్ రెడ్డి దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్

అందు: విజయా పిక్చర్స్, పి.బి.జి. జయలక్ష్మి పిక్చర్స్, ఇజాంత్రీ వేషనల్ ఆర్టు పిక్చర్స్

Veekay VIJAYA

వినోదానికి ఆనందానికి సాటిలేని చిత్రం!

5 వ రోజు

పద్మశ్రీ పిక్చర్స్

కొడుకు కోడలు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: వి. వెంకటేశ్వర్లు బి.ఏ. దర్శకుడు: పి. పుల్లయ్య బి.ఏ.

ఆత్రేయ... మహాదేవన్... కె.ఎస్.ప్రసాద్ కృష్ణారావు... ఎస్.ఎమ్.శంకర్ శ్రీధివిన్

విజయవంతముగా ప్రదర్శించబడుచున్న కేంద్రములు

అలంకార్ థియేటర్	—	విజయవాడ	రాధాకృష్ణా టాకీస్	—	గుంటూరు	నవరంగ్ థియేటర్	—	విశాఖపట్నం
మినర్వా టాకీస్	—	కాకినాడ	ఊర్వశి థియేటర్	—	రాజమండ్రి	శ్రీనివాస మహల్	—	నెల్లూరు
వెంకట్రామా టాకీస్	—	భీమవరం	మినర్వా టాకీస్	—	విజయనగరం	రత్నా టాకీస్	—	తెనాలి
కేసరి పిక్చర్ ప్యాలెస్	—	ఏలూరు	వెంకటేశ్వర థియేటర్సు	—	గుడివాడ	మురళీ టాకీస్	—	శ్రీకాకుళము
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	—	పార్వతీపురము	భీమేశ్వర థియేటరు	—	ద్రాక్షారామ	ప్రతాప్ టాకీస్	—	తిరుపతి
రమేష్ థియేటర్	—	కడప	వెరైటీ టాకీస్	—	కర్నూలు	నీలం థియేటర్	—	అనంతపూర్
విజయకుమార్ పిక్చర్ ప్యాలెస్	—	పొద్దుటూరు	బసంత్ టాకీస్	—	హైదరాబాదు			

మచిలీపట్నం — రాధికలో 29వ రోజు